కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే అధికారం
## కోల్పోయాక బాధపడాల్సి వస్తుంది
- కక్ష సాధింపు రాజకీయాలకు తాను వ్యతిరేకమన్న జగ్గారెడ్డి
- తనకు ఎవరైనా నష్టం చేసినా... తాను మాత్రం ఎవరికీ నష్టం చేయలేదన్న జగ్గారెడ్డి
- తనతో సహా డబ్బులు ముట్టకుండా రాజకీయం చేసిన నాయకులెవరూ లేరని వ్యాఖ్య

# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## మన్మోహన్ సింగ్‌ను బొమ్మగా ఉంచి... సోనియా గాంధీనే పాలన సాగించారు
- నెహ్రూ మొదలుకుని ఆ కుటుంబమంతా రాజ్యాంగాన్ని అవమానించిందని విమర్శ
- స్వాతంత్రం రాకముందే నెహ్రూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగారన్న బీజేపీ ఎంపీ
- కాంగ్రెస్ కపట నాటకాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించామని వెల్లడి

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం 21 జనవరి 2025 సంపుటి : 17 సంచిక : 264 పేజీలు : 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, పుష్య మాసము, దక్షిణాయనము, హేమంత ఋతువు, సూర్యోదయం : 06:42 AM, సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేసీఆర్ మాట్లాడే సమయంలో ఆంధ్రాలో కూడా ఎంతోమంది ఆసక్తిగా వినేవారు!

- కేసీఆర్ మాట వింటే ధైర్యం వస్తుందనుకునే వారు ఉన్నారన్న కేటీఆర్
- కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్న కేటీఆర్
- కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడన్న మాజీ మంత్రి



కేసీఆర్ మాట్లాడే సమయంలో ఆంధ్రాలో కూడా ఎంతోమంది ఆసక్తిగా వినేవారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మాట వింటే ధైర్యం వస్తుందనుకునే వారు చాలామంది ఉన్నారన్నారు. కేటీఆర్ ఇవాళ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్నారు. కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడని... ఈ విషయాలు అందరికీ తెలుసున్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ అధికారంలోకి వస్తే... అదే నెల 21న హమాలీలను పిలిచి వారి సమస్యలపై మాట్లాడారన్నారు. కార్మికుల గురించి పట్టించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తప్ప ఎవరూ లేరన్నారు. కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్నారు. క్రికెట్ మ్యాచ్ కోసం కూర్చున్నట్లు కేసీఆర్ కరోనా సమయంలో ప్రెస్ మీట్ కోసం కూర్చునే వారని వెల్లడించారు. కరోనా సమయంలో ఇటుక బట్టీలు, హోటళ్లలో పని చేసేవారు... ఇలా ఎంతోమంది కార్మికులు తెలంగాణలో ఉన్నారని, వారు మన రాష్ట్రం వారు కాకపోయినప్పటికీ కేసీఆర్ మానవత్వం చూపారన్నారు. వారు మన రాష్ట్రం కాకపోయినా మన అభివృద్ధిలో వారు భాగస్వాములు అని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. సీఎం అయ్యాక మాత్రమే కేసీఆర్‌కు కార్మికులపై

వివరాలు 2లో..

## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి



హైదరాబాద్: రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని స్టూడెంట్స్ కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం (జనవరి 20) చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి

వివరాలు 2లో..

## ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ కుమార్ కు జీవితఖైదు

- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ హత్యాచార ఘటన
- ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన సంజయ్ రాయ్
- రాయ్ ని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం నేడు శిక్ష ఖరారు



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్ కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కి శిక్ష ఖరారైంది. సంజయ్ రాయ్ కి కోల్ కతా సీల్దా కోర్టు జీవితఖైదు విధించింది. బీఎన్ఎస్ సెక్షన్లు 64, 66, 103/1 కింద సంజయ్ రాయ్ కి జీవితఖైదు విధించారు. మరణించేవరకు దోషిని జైలులోనే ఉంచాలని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రులు
- మంత్రులతో కలిసి స్విట్జర్లాండ్ పర్యటన
- జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో కలిసిన రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు.



వివరాలు 2లో..

## ప్రారంభోత్సవం తర్వాత మూతబడిన ఆ తలుపులు మళ్లీ తెరుచుకోలేదు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత విమర్శ

- వరంగల్ నగర ప్రతిష్ఠను పెంచేందుకు కేసీఆర్ నిర్మించారన్న కవిత
- కాళోజీ కళాక్షేత్ర నిర్మాణం తన ఘనతగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని విమర్శ
- కాళోజీ కళాక్షేత్రాన్ని వినియోగంలోకి తీసుకు రావాలన్న కవిత



వరంగల్‌లో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం తలుపులు ప్రారంభోత్సవం కోసం తెరుచుకున్నాయని, ఆ తర్వాత మూసిన తలుపులు మళ్లీ తెరుచుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

వివరాలు 2లో..

## హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ



- ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైడ్రా
- ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన రంగనాథ్
- సాయంత్రం ఆరు గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ

హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో గల హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈరోజు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

వివరాలు 2లో..


## నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు...
## టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు

- ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దన్న పార్టీ అధిష్ఠానం
- బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆదేశం
- వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించవద్దని సూచనం

ఏపీ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అత్యుత్సాహం వద్దని, ఈ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. మీడియా ముందు ఎవరూ బహిరంగ



వివరాలు 2లో..

# ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ కుమార్ కు జీవితఖైదు

మొదటి పేజీ తరువాయి

అతడికి రూ.50 వేల జరిమానా కూడా విధించారు. అంతేకాదు, బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. అయితే, ఈ పరిహారం తీసుకునేందుకు మృతురాలి తల్లిదండ్రులు నిరాకరించారు. పరిహారం కాదు... మాకు న్యాయం కావాలి అని వారు స్పష్టం చేశారు. గతేడాది ఆగస్టు 9న విధుల్లో ఉన్న ట్రైనీ వైద్యురాలిపై సంజయ్ రాయ్ అత్యాచారానికి పాల్పడి హత్య చేసినట్టు నిరూపణ అయింది. ఈ కేసులో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ పై కూడా అనుమానాలు కలిగాయి.

ఈ కేసులో తొలుత కోల్ కతా పోలీసులు విచారణ చేపట్టగా, అనంతరం సీబీఐ దర్యాప్తు సాగించింది. అన్ని ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం... పోలీసు వాలంటీరు సంజయ్ రాయ్ ని దోషిగా నిర్ధారించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ 120 మందికి పైగా సాక్షుల నుంచి వాంగ్మూలం తీసుకుంది.

శిక్ష ఖరారు సందర్భంగా.... ఇది అత్యంత అరుదైన కేసు అని, దోషికి ఉరిశిక్ష వేయాలని సీబీఐ వాదించింది. అయితే, అత్యంత అరుదైన కేసు అనే అంశంపై కోల్ కతా సీల్దా కోర్టు సీబీఐతో విభేదించింది.

# కేసీఆర్ మాట్లాడే సమయంలో ఆంధ్రాలో కూడా ఎంతోమంది ఆసక్తిగా వినేవారు!

మొదటి పేజీ తరువాయి

ప్రేమ కలిగిందనుకుంటే పొరపాటు అని, 2004లో కేసీఆర్‌కు యూపీఏ హయాంలో తొమ్మిది నెలల పాటు కేసీఆర్‌కు ఏ పోర్ట్‌ఫోలియోను ఇవ్వలేదని, ఆ తర్వాత కూడా ఏరికోరి కార్మిక శాఖను తీసుకున్నారని కేటీఆర్ చెప్పారు. అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం 2005లోనే కేసీఆర్ కమిటీని వేశారన్నారు. ఆ తర్వాత కేసీఆర్ తెలంగాణ సాధన కోసం యూపీఏ నుంచి బయటకు వచ్చారని, దీంతో అసంఘటిత కార్మికులను సంఘటితం చేసే పని అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ఏడాది కాలంలో లక్షా నలభై వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి అసలు ఏం చేశాడని ప్రశ్నించారు.

# నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు... టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేసింది. ఏ అంశమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుని, నిర్ణయం తీసుకుంటారని తెలిపింది. వ్యక్తిగత అభిప్రాయాలను బయటకు వెల్లడించవద్దని పేర్కొంది.

నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ల నేపథ్యంలో జనసేన వర్గీయుల నుంచి కౌంటర్ అటాక్ మొదలయింది. "లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయండి... అందులో తప్పేమీ లేదు... పవన్ కల్యాణ్ ను సీఎం చేయండి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. అత్యుత్సాహం వద్దంటూ టీడీపీ నేతలకు సూచించింది.

# దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

మొదటి పేజీ తరువాయి

ఇదే సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు.

విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హైదరాబాద్ నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు

హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు పలు అధికారాలను కట్టబెట్టింది. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది.

# ప్రారంభోత్సవం తర్వాత మూతబడిన ఆ తలుపులు మళ్లీ తెరుచుకోలేదు

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె విమర్శలు గుప్పించారు. కాళోజీ కళాక్షేత్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి చేతులు దులుపుకుందని విమర్శించారు. దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడాన్ని ఆమె తప్పుబట్టారు.వరంగల్ నగర ప్రతిష్ఠను పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం కాళోజీ క్షేత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిందన్నారు. కాళోజీ కళాక్షేత్రం తన ఘనతగా

చిత్రీకరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిపై చూపించిన శ్రద్ధ... దానిని వినియోగంలోకి తీసుకు రావడంపై పెడితే బాగుంటుందన్నారు.

# ఉపాధ్యాయుడు పై దాడి చేయడం అమానుషం.

**కమాన్ పూర్ :** ఉపాధ్యాయుడిపై దాడి చేయడం సమావేశం అని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్ అసోసియేట్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయునిపై దాడికి నిరసనగా సోమవారం కమాన్ పూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై గత నెల 23న కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడిన ఘటనను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి ఆ దాడిని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు టిఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ విజయకుమార్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేరుగు రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్ సభ్యులు రజనీ వందన , లక్ష్మీనారాయణ,సతీష్, రాజేశ్వరరావు, నఫీజులా ఖాన్, ఈశ్వరయ్య, నంబయ్య, రజిత కుమారి, సరళ, రేణుక తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు

**క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం..**

**రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి:**

**అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు**

**జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సందడి..**

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా క్రీడలను ప్రారంభించారు.

అడ్మిన్ డీసీపి మాట్లాడుతూ....పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24 చీ 7 విధినిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం/ పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడు పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించు కోవాలని గెలుపోటములను ఏదైనా స్ఫూర్తిగా తీసుకోవాలని ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ పోటీలు రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్,కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్ మరియు అథెలిటిక్స్ క్రీడలు లలో సెలక్షన్ లు జరుగుతాయి.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్, తదితరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి...

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ సుభద్ర మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

**జి2/1638/2024** **తేది: 29-11-2024**
**గెజిట్ నెం.92/2024**

**భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము**

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **వెల్దండ** మండలములోని **చెర్కూరు** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.16** గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్-82** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు, నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 0.16 గుం॥** భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్-82** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**గ్రామము: చెర్కూరు** **మండలం:వెల్దండ** **జిల్లా:నాగర్‌కర్నూల్**

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతి పాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణ ములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 605 | పట్టా | మెట్ట | 0.16 | జి.రాజు తండ్రి చిన్న అంజయ్య (0.08) జి.మల్లయ్య తండ్రి చిన్న అంజయ్య (0.08) కె.వెంకటయ్య తండ్రి రామలింగం సిహెచ్.చిన్న లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య చెన్నమ్మ భర్త చెన్నయ్య మొగిలి శివశంకర్ తండ్రి మొగులయ్య కె.నర్సింహ్మా తండ్రి భూమయ్య కె.సంతోష్ తండ్రి నర్సింహ్మా యం.పెద్ద అంజయ్య తండ్రి నర్సయ్య యం.యాదగిరి తండ్రి అంజయ్య జి.యాదయ్య తండ్రి రాములు వంగూరి శ్రీశైలం తండ్రి లింగయ్య జి.మల్లేష్ తండ్రి చిన్న అంజయ్య జి.సుధాకర్‌రెడ్డి తండ్రి జి.విశాల్ రెడ్డి తండ్రి రాందేవ్‌రెడ్డి | 606 | 604 | 589 | 613 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 0.16 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొన వచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-॥ మరియు అధ్యాయము-॥। అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- **స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్**

సం/- **అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్**

సం/- **జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్**

**DIPR RO.No.604/LA/PP/Advt/Pub/2024-25**

# రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్.




**నిర్మల్ అర్బన్ జనవరి 20 ( ప్రజా జ్యోతి ) :** భారత సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ యొక్క తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఆక్టివిటీ అధ్యక్షులు సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయనకు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలోనూ విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామస్థాయిలో ఆర్టిఐ కార్యకర్తలను తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా కమిటీలను పటిష్ట పరచడం జరుగుతుందన్నారు. కమిటీల నియామకం తరువాత విద్యా సంస్థలలో సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# జన్నారంలో రేపటి నుంచి గ్రామసభలు



**జన్నారం జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ ):** జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి 21 నుంచి 23 వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఇందులో నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ.



## ఇందిరమ్మ గృహ నిర్మాణం సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

**సిర్పూర్ టి(ప్రజా జ్యోతి) జనవరి 21 సిర్పూర్ టి :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విట్టల్, సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామని అన్నారు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. 70 గజాల భూమిలో 400 స్క్వేయర్ యాడ్స్ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో భూమిలేని నిరుపేదలకు 120 గజాలలో భూమితో పాటు ఇల్లు కట్టిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా ప్రవేశ పెడుతున్న నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్నదని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు రెండు విడుదలగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూమంతటికి రైతుబంధు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ డి.ఇ వేణుగోపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరు వర్గాల కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# రహదారిని పునరుద్ధరిస్తే లక్షల ఎకరాల సాగు భూమి

## అధికారుల్లారా నాయకుల్లారా, రైతుల పట్ల ఆలోచించండి,

## తొమ్మిది కిలోమీటర్లు రోడ్డు వేస్తే లక్షల ఎకరాలు సాగవుతాయి రైతుల ఆశా జల్లు

## బజార్ హత్నూర్ నుంచి కౌట వరకు రెండు గొలుసుల రహదారి కను మరుగయ్యేట్టుంది..

## దారి పొడవున అక్కడక్కడ దారి భూమి ఆక్రమణకు గురి...



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి,20 జనవరి :** ఆదిలాబాద్ జిల్లాలోని పాత బోథ్ తాలూకా పరిధిలో ఒక రహదారి ఉండేది. ఆ రహదారిని పునరుద్ధరిస్తే లక్షల ఎకరాలసాగు భూమి సాగులోకి వస్తుంది.ఇదేమి ఎవరైనా వింటే వింతగా అనిపిస్తుంది. ఆచ్చర్యం కల్గితుంది కదూ!చెరువు, లేదా ప్రాజెక్టు నిర్మిస్తే వ్యవసాయభూమి సాగు అవుతుంది అంటారు. కానీ రోడ్డు పునరుద్దరణ చేస్తే ఎట్లా అని వినటానికి వింత అని పింఛవచ్చు కానీ ఇది ముమ్మాటికి నిజం.వివరాలు ఇలా ఉన్నవి. గత వారం రోజులుగా ముద్ర, ప్రజాజ్యోతిపత్రిక మిత్రులు ఈ రహదారికి సంబందించిన వివరాలు అక్కడ తిరిగి సేకరించారు.ఈ రహదారి ఇప్పుడు బండ్ల బాటగా కొనసాగుతుంది. స్వాతంత్రము సిద్ధించక పూర్వం నుంచి ఈ ప్రాంతానికి పెద్ద రహదారి ఇది. నిజాం పరిపాలనలో కౌట (బి ), బజార్ హత్నూర్ (బి )గ్రామాలు బోథ్ తాలూకా లో పెద్ద వ్యాపార కేంద్రాలుగా ఉండేవి. వీటిని గిర్ధావర్ సెంటర్లుగా పరిగనించే వారు. గ్రామం పేరు రాసి బ్రాకెట్( బి )రాస్తే బి అంటే బుజర్గ్ అని ఉర్దు లో పెద్ద అని, (కె )అని రాస్తే కుర్ద్ అంటే చిన్న అని అర్ధం. అందుకే ఇప్పటికి కొంతమంది వక్తలు ఉపన్యాసం ఇచ్చేటపుడు "గుజర్గయేసో బుజర్గో లోగ్ "అని పదం వాడుతుంటారు. అలా అంటే మరణించిన పెద్దలని గౌరవంగా పిలుస్తారు.ఇలాంటి బుజుర్గో గ్రామాలను ఒక్కొక్క బూస్వాములకు అప్పనంగా ఇచ్చి పరిపాలన చేసి ప్రభుత్వం కు కప్పము కట్టాల్సి ఉండేది.అప్పుడు రోడ్లు, రహదారులు వీటి మధ్య వెడల్పుగా ఉండి వాణిజ్య సంబంధం కారణంగా రాకపోకలు కొనసాగేది. అయితే స్వాతంత్రం వ చ్చిన పిదప హైదరాబాద్ నుంచి ఇటు నాగ్పూర్ అటు బెంగుళూరు వరకు హై వే రోడ్డు వేయబడ్డది. హైవే నెంబర్ 7గా పిలిచే వారు ప్రస్తుతం అది హైవే అథారిటీ అఫ్ ఇండియా గా పిలుస్తున్నారు. ఈ హైవే రోడ్డు మార్గం అప్పుడు సర్వే ప్రకారం నిర్మల్,వడుర్, పొచ్చేర, కౌట (బి ), దేరా, రాం నగర్ బంద్రేవ్, బజార్ హత్నూర్ చింతల్ సాంగ్వి, మాడగూడ, మోర్కండి, బరంపూర్, ఆదిలాబాద్ గుండా వెళ్ళేది. కానీ వడుర్ అప్పుడు దనాగారంగా (ట్రెసరి )గా నిమ్మనాయుడు పరిపాలన కింద ఉండి అనుమతి లభించని కారణంగా వాంకిడి, నేరడిగొండ, కుప్టి, ఇచ్చోడ, గుడిహత్నూర్, సీతాగొంది మీదుగా ఆదిలాబాద్కు నాగ్పూర్, హైదరాబాద్ కారి డార్ వెళ్లి పోయి ఈ ప్రాంతం కు రోడ్డు లేక రాకపోకలు సరిగా లేక ఆ ప్రాంతం లోని పల్లెలు నిర్మానుశ్య ప్రదేశాలుగా మారాయి. అప్పటి వరకు ఈ ప్రాంతం లక్షల ఎకరాలు సాగై నిజాం ప్రభుత్వంకు బోథ్ ప్రాంతం నుంచి ఎనలేని ఆర్ధిక ప్రదేశంగా ఉండేది.ప్రస్తుతం కౌట (బి ) రహదారి సొనాల మీదుగా మహారాష్ట్రము వరకు విస్తరణ చేస్తూ వెళ్ళింది కానీ, ఈ రహదారి విషయం సమాన్య ప్రజలకు తప్ప నాయకులకు అవగాహన లేక వెనుక బడిపోయింది. కేవలం బజార్ హత్నూర్ నుంచి 9 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంది. మధ్యలో ప్రస్తుతం దేరా, కొత్తపల్లి, కోట, రామనగర్, దేరా ఆమ్లెట్ గ్రామం మొహాదా, బంద్రేవ్, చింతల సాంగ్వి శివారం గ్రామాలు, భూములు బోసి పోయి ఉన్నవి. వర్షాలు పడే కాలంలో రైతులు అష్టకష్టాలు పడి రహదారి సరిగా లేక అరకొర పంటలు సాగుచేస్తున్నారు.ఈ తొమ్మిది కిలోమీటర్లు మేర బజార్ హత్నూర్ నుంచి కౌట పానాది గుండా కౌట గ్రామం వరకు ఇంటర్నల్ లింకు రోడ్డు ఏర్పాటు చేసే మధ్యలో ఉన్న గ్రామాలకు రోడ్డు ఏర్పాటు అవుతుంది.. ఈ నిజాం కాలం నాటి రోడ్డును పునరుద్దరణ చేసినట్లు అవుతుంది. లక్షల ఎకరాలు వ్యవసాయం సాగవుతుంది. రాష్ట్రంకు ఆర్ధిక పుష్టి కల్గడమే కాకుండా ఈ ప్రాంతంలో ని ఎస్ ఈ, ఎస్ టీ, బిసి తదితర సన్న చిన్న కారు రైతులకు ఎంతో మేలు కల్గుతుంది.రోడ్డు శాఖ వారు, రెవిన్యూ అధికారులు కల్సి ఈ నిజాం కాలం నాటి రహదారి (రెండు గొలుసులు వెడల్పు పెట్టు )ని సర్వే చేసి పునరుద్దరణ చేయాలి అని ఈ ప్రాంతం రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నారు. పురాతన కట్టడాలు, చారిత్రకా ప్రదేశాలు రక్షణ చేయాల్సిన బాధ్యత పాలకప్రభుత్వం లు చేయాల్సిన అవసరం ఉంటుంది.. ఈ దారిలో పురాతన గ్రామాలు, కొన్ని పర్యాటక ప్రదేశాలు ఉన్నవి.బజార్ హత్నూర్ మండల పరిధిలో గల కొత్తపల్లి గ్రామం కు ఈ రహదారి కి మధ్యలో ప్రసిద్ద పురాతన ఏకోనారాయణ స్వామి ఆలయం కూడా ఉంది. ఈ దేవాలయం 90 సంవత్సరాలక్రితం నుంచి ఉందని, ప్రసిద్ధి బజార్ హత్నూర్ గ్రామ విట్టల్ మందిర పూజారి చేతుల మీదుగా ప్రతిస్థాపన జరిగిందని పూర్వీకులు ద్వారా తెల్సింది. ఈ రోడ్డు వేస్తే ఆగుడికి వెళ్లే భక్తులకు కూడా ఉపయోగం ఉంటుంది.వేటన్నిటిని దృష్టిలో ఉంచి ప్రభుత్వం సంకల్పం చేస్తే ఎంతో మంచిది. ఇక ప్రభుత్వం ఈ మార్గం చేపట్టిన ఎడల ఆదిలాబాద్ నుంచి బోథ్ నియోజకవర్గం కు మోర్కండి మీదుగా అటు అడెల్లి పోచ్చమ్మ గుడి వరకు పలు విధాలుగా సౌకర్యం వంతంగా ఉంటుంది. ప్రభుత్వం రాజకీయ నాయకులు, పెద్దలు ఈ నిజాం నాటి రహదారి పునరుద్దరణ కు శ్రీకారం ఎప్పుడు చేస్తారోనని జనాలు ఎదిరి చూడకుండా త్వరగా చర్యలు చేపట్టాలని పలువురి అభిప్రాయం





# సింగరేణి విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు





## మంచిర్యాల కు 9,10 తేదీన ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల రాక

## - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 20 (ప్రజాజ్యోతి):** సింగరేణి విశ్రాంత కార్మికుల కు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు. సోమవారం స్మశాన వాటిక పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దరఖాస్తులు పరిశీలించిన పిదప సింగరేణి లో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల ను విద్యా, వైద్యంకు ప్రధాన కేంద్రంగా మారుస్తానని అన్నారు. ఉన్నతమైన విద్య, వైద్యం అందిస్తానని హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు చదువు, వైద్యం కోసం వెళ్ళే పరిస్థితి తీసుకురానని చెప్పారు. ఎన్నికలు తొమ్మిది నెలల ముందు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆతర్వాత పూర్తిగా ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పురోగతి దశలో ఉన్నాయని చెప్పారు. ఐబీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం యుద్ధప్రాతిపదికన జరుగుతోందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఫిష్ పాండ్ మంజూరు కాగా టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. స్మశాన వాటిక నిర్మాణం పనులు చకచకా జరుగుతుండగా శివరాత్రి కి ప్రారంభిస్తామని అన్నారు. గోదావరి ఒడ్డున తీసిన మట్టి స్మశాన వాటికకు వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ఆరోపించినట్లు అమ్ముకోలేదని వివరణ ఇచ్చారు. జాతీయ స్థాయిలోనే ఒకటి, రెండు చోట్ల మినహా ఇలాంటి స్మశాన వాటిక లేదని అన్నారు. నాలుగు ఎకరాల విశాల స్థలంలో ఐదు కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం జరుగుతోందన్నారు. సోలార్ విద్యుత్, 12 రోజుల ఖర్మ ప్రక్రియ అక్కడే ఉండి నిర్వహించడానికి ప్రత్యేక గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు**

9,10 తేదీల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరువురు మంత్రులు మంచిర్యాల కు రానున్నట్లు ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. పురోభివృద్ధి లో ఉన్న అభివృద్ధి పనులను, పట్టణాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. భట్టి, పర్యటన తో అదనపు నిధులు మంజూరు అవుతాయని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

# సింగరేణి స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలి

## - మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు



**నస్పూర్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** నస్పూర్ మున్సిపాలిటీ 7వ వార్డు లోని ఆరుణక్కనగర్ లో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పర్యటించారు. పర్యటన అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ.. అరుణక్కనగర్ లో పర్యటన ఉద్దేశం ప్రజలతో మాకు ఉన్న అనుబంధాలు, మాకు ఓట్లు వేసిన ఓటరు మహాశయులను కలిసే దిశగా అంతే కాకుండా ఆనాడు దివాకర్ రావు ఎమ్మెల్యేగా, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకున్న అవగాహనతోనే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. 2004,2009 లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వాలని చెప్పిన ఇవ్వలేదు, కానీ కెసిఆర్ మేధాశక్తితోని, అనుభవంతోని, అధికారుల అందరితో మాట్లాడి దాదాపు 2800 మందికి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో పట్టాలు ఇవ్వడం జరిగింది అన్నారు. 100 గజాలు ఉన్న స్థలాలకు ఉచితంగా, అంతకన్నా ఎక్కువ ఉంటే కొంత డబ్బును పట్టాదారులు, ప్రభుత్వానికి చెల్లించి, పట్టాలు చేసుకున్నారు. ఈ పట్టాలు వారికి వచ్చేలా చేసిన ఘనత ఇక్కడ దివాకర్ రావుది అయితే అక్కడ కేసీఆర్ ది అని అన్నారు. సింగరేణి ఏరియాలో ఉన్న ఇళ్లకు రేకులు వేసుకుందాంమన్న, గోడ కట్టుకుందాంమన్న, సింగరేణి అధికారులు వచ్చి ఎవరిని కట్టనివ్వని సందర్భం నుండి



పట్టాలు ఇచ్చినప్పటి నుండి బ్రహ్మాండంగా బిల్డింగులు కట్టుకుంటున్నారు అని అన్నారు. దాదాపు ఇంకా 1000 మంది వరకు పట్టాల కోసం దరఖాస్తు పెట్టుకుని ఉన్నారు. ఇంకా శ్రీరాంపూర్ లోని కృష్ణ కాలనీ, ఆర్కే-6, ఇంకా కొన్ని ప్రాంతాలలో ఇవ్వాలని ఆనాటి ముఖ్యమంత్రికి వారు చెప్పడం జరిగింది అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 13 నెలలు అయింది అప్పటినుండి పట్టాల ఊసే లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని మా ప్రజలకు పట్టాలి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే నస్పూర్ మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలు ఆనాటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి మంజూరు చేపిస్తే ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేయడం జరిగింది. 25 కోట్ల రూపాయలను ఏ విధంగా రద్దు చేశారు. ఇంతకంటే ఎక్కువ నిధులు మున్సిపాలిటీకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ప్రాంతంలో ఉంటున్న సింగరేణి కార్మికులకు, కారుణ్య నియామకాల ద్వారా ఎంతోమంది సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగం వచ్చింది అంటే ఆ ఘనత కేసీఆర్ దే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, నస్పూర్ పట్టణ సెక్రెటరీ మెరుగు పవన్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, నాయకులు ముక్కెర వెంకటేష్, గుంట జగ్గయ్య, కుమ్మమ్ రాజేశ్వర్ రెడ్డి, పెట్టం నరేష్, జాడి బాను చందర్, సిద్ధం తిరుపతి, బండారి తిరుపతి, తిరుమల్ రావు, సుంకనపెల్లి రమేష్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, మహేష్, యువజన విభాగ నాయకులు కాటం రాజు, కందుల ప్రశాంత్, నోముల నరేందర్ రెడ్డి, ప్రవీణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం రోజు వారి జీవితంలో ఒక భాగం






### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూలు, జనవరి 20ప్రజాజ్యోతి :** ఆయుర్వేదం రోజువారీ జీవితంలో ఒక భాగంగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలో మై రీఛార్జ్ ఆయుర్వేద స్టోర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆయుర్వేదం వైపు ఆకర్షితులవుతున్నారని ఈ నేపథ్యంలోనే ఆయుర్వేద ఆసుపత్రులు కూడా ఏర్పాటు అవుతున్నాయని,ఆధునిక వైద్య విధానంలోనూ ఆయుర్వేదం ప్రజలు నమ్మకాన్ని చురగొంటుందని అన్నారు.అదేవిధంగా ఆయుర్వేద మందులు తక్కువ దుష్ప్రభావాలు కలిగి ఉంటాయని 100% సురక్షిత ఉత్పత్తులతో ఔషధాల ఔషధాలు తయారు చేస్తారని అందరూ నమ్ముతున్నారని,అంతేకాకుండా ఆయుర్వేద పరిశ్రమ ఇప్పుడు బిలియన్ డాలర్ల వ్యాపారాన్ని సాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా వ్యాపార అవకాశాలను కల్పిస్తోందన్నారు. ఆయుర్వేదం అనేది ఇప్పుడు రోజు వారి జీవితంలో ఒక భాగంగా మారిందని,ప్రజలు సౌందర్య సాధనాలు మొదలుకొని ఆహార ఉత్పత్తుల వరకు మూలిక ఉత్పత్తులను ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఆయుర్వేద ఉత్పత్తుల వినియోగం కనిపిస్తుందని అస్తవ్యస్త జీవన శైలితో బాధపడుతున్న ప్రజలు మూలిక ఉత్పత్తుల వైపు ముగ్గు చూపడమే కాకుండా ఆయుర్వేద ఔషధాల వినియోగించడంతోపాటు నమ్మకాన్ని పెంచుకుంటున్నారన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,కౌన్సిలర్ కొత్త శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతాంగానికి పెద్దపీట

### -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్, జనవరి 20(ప్రజా జ్యోతి) :** ప్రజాపాలనలో ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం తాడూరు మండల కేంద్రంలోని మండలానికి చెందిన 21 మంది రైతులకు ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేసిన స్పింక్లర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని,సన్న వడ్లకు బోనస్ ఇచ్చిందని,ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి వ్యవసాయ యాంత్రీకరణకు రైతాంగానికి మరింత దగ్గర చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.ఈ నెలలో రైతు భరోసా కింద ఒక్కొక్క ఎకరానికి ఏడాదికి 12,000 రూపాయలు జమ చేయబోతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని అన్నారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,మార్కెట్ చైర్మన్ రమణారావు,పిఎసిఎస్ చైర్మన్ రామ్ చంద్రా రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్



### వేల గొంతులు లక్ష డప్పులు మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేద్దాం

### ఉమ్మడి మద్దూరు మండలంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి20:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు నూతన కమిటీ ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతు గల కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు.ప్రతి గ్రామం నుండి మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అలాగే ఈనెల 29వ తారీకు నారాయణపేట జిల్లాకు మాదిగల ఆరాధ్య దైవం అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారు కనుక ఉమ్మడి మద్ధూర్ మండలం నుంచి పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఫిబ్రవరి 7 తారీఖు హైదరాబాదులో నిర్వహించబోయే సభకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన తో మాదిగ వాడల్లో గడపగడప ప్రచారం చేసి ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఉమ్మడి మద్ధురు మండలం కేంద్రంలో నుండి ప్రతి గ్రామం నుంచి మాదిగ బిడ్డ హైదరాబాద్ తరలిరావాలని కోరారు.హైదరాబాద్ వచ్చే ప్రతి ఒక్కరు తన సంకకు డప్పు వేసుకొని రావాల్సిందిగా తెలిపారు.మాదిగ సంస్కృతి అయిన మన ఆయుధం డప్పు ఈ డప్పు శబ్దంతోనే వర్గీకరణ వ్యతిరేకుల గుండె ఆగేలా వెయ్యి గొంతులు లక్ష డప్పులతో సమాధానం ఇవ్వాలని కోరారు.కాబట్టి ప్రతి కుటుంబం సంకకు డప్పు వేసుకొని హైదరాబాదు తరలి రావాలని మద్దూర్ మండల కమిటీ కోరారు.మద్దూర్ మండల నూతన కమిటీ అధ్యక్షులు కె.నరేష్ కుమార్ మాదిగ,మండల అధికార ప్రతినిధి మ్యాతరి రాములు మాదిగ,మండల ఉపాధ్యక్షులు ఎడ్ల పున్నయ్య మాదిగ,బి.నర్సింలు మాదిగ,నడ్డిరాజు మాదిగ,కొద్వాటి భీమ్రాజు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేష్ మాదిగ,మండల కోశాధికారి కేశవులు మాదిగ,మండల కార్యదర్శి జి.వెంకటయ్య మాదిగ,మండల ప్రచార కార్యదర్శి డప్పు కృష్ణ మాదిగ,మ్యాతారి విజయ్ కుమార్ మాదిగ,మండల కార్యవర్గ సభ్యులు,రవికుమార్ మాదిగ,ప్రవీణ్ మాదిగ,తోక మోనేష్ మాదిగ,డప్పు బాలప్ప మాదిగ,దోరేపల్లి వెంకటన్న మాదిగ,సామెల్ మాదిగ,రాములు మాదిగ,మండల గౌరవ సలహాదారులు తలారి రాములు,ముదిరాజ్,చంద్రప్ప మాదిగ,ప్రభుదాస్ మాదిగ,గౌరగల కృష్ణ మాదిగ,దోరెప్ప మాదిగ,దుబాయ్ కృష్ణ మాదిగ,సురేష్ బాబు మాదిగ,కృష్ణ మాదిగ,బొడ్డు రవి మాదిగ,రాములు మాదిగ,అమీలు కుంట్ల వెంకటన్న మాదిగ,చెన్నప్ప ముదిరాజ్.ఖాజపూర్ సాయిలు,ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సినియర్ నాయకులు ప్రభుదాస్ మాదిగ,మద్దూరు మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ మాదిగ,డప్పు కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు గౌరగల కృష్ణ మాదిగ,దుబాయ్ కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ కోస్గి మండల సీనియర్ నాయకులు మల్కాపురం వెంకటయ్య మాదిగ,మద్దూరు మండల ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు ఎ.సురేష్ బాబు,బొంబాయి రాములు మాదిగ,చంద్రప్ప మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలి




### సైబర్ నేరాల పట్ల మీరు, మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి

### గుర్తుతెలియని,అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు:కోస్గి సిఐ దస్రు నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి20:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కోస్గి సీఐ దస్రు నాయక్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల,మద్దూర్ ఎస్ఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ మద్దూర్ టౌన్ లో ఉట్కూరు ఎస్ఐ కృష్ణంరాజు అద్వర్యంలో పెద్ద జెట్రం గ్రామం,ఉట్కూరు మండలం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాల గురించి అధికారులు వివరించారు.సందర్భంగా కోస్గి సిఐ దాస్రు నాయక్ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ లో ఎస్ఐ రామ్ లాల్, ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు, మద్దూర్ లో ట్రాన్స్పోర్ట్ అధికారి దీప్తి పోలీసులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాడుదాం




### వందేళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ

### సిపిఐ పార్టీని బలపరచండి,

### ఎం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**నాగర్ కర్నూల్ జనవరి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** సిపిఐ కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల లోకి అడుగుపెట్టిన సందర్భంగా తిమ్మాజీపేట మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఐ వందేళ్ళ జండా ను సిపిఐ కమ్యూనిస్టు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఎగురవేశారు, అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం బాల నరసింహ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నగరంలో ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాల లోకి అడుగుపెట్టి నిత్యం పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దున్నేవాడికి భూమి కావాలని, ఆనాడు రాజా భరణ లను రద్దు చేయించిన ఘనత సీపీఐకే దక్కిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నుదన్ను నిలిచి ఇందిరమ్మ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు దున్నుకోవడానికి భూమి, పేదల నివసించడానికి ఇండ్ల జాగాలు ఇప్పించి ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో సిపిఐ పాత్ర కూడా ప్రధాన పాత్ర వహించింది, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గవర్నమెంట్ లో ఉన్నప్పుడు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేద కూలీలకు చేతినిండా పని ఉండాలని జాతీయ ఉపాధి హామీ పథకం వందరోజుల పని దినాన్ని కల్పించాలని కొట్లాడి సాధించింది, నిరంతరం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కార్మికులు కర్షకులకు అసంఘటిత రంగా కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ హక్కులను సాధించి పెట్టడంలో ముందంజలో ఉందన్నారు, ఇప్పటికైనా పార్టీ పుట్టినప్పటి నుండి పేదల పక్షాన నిలబడ్డ పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని సగర్వంగా చెప్పగలమన్నారు రానున్న భవిష్యత్తులో కూడా పేదల కోసం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని ఓట్ల కోసం గాని సీట్ల కోసం గాని కాకుండా పేదల పక్షాన పోరాటం చేసే పార్టీ సిపిఐ అని బాల నరసింహ తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్ ఖాజా మైనుద్దీన్ కామ్రేడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కేశమల్ల శివ కృష్ణ, యాదయ్య, సిపిఐ గ్రామ నాయకులు రాములు,ఆంజనేయులు, హమాలీ రాములు, కంపె నీల శ్రీరాములు, జంగయ్య,గోపాల్ నాయక్, వివిధగ్రామాల సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు,

# గ్రామ సభల్లో అర్హులందరి పేర్లు ఆమోదించండి

### -ఎవరికీ అన్యాయం జరగకుండా చూడండి

### - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి




**జడ్చర్ల : జనవరి 20 (ప్రజా జ్యోతి) :** ఈనెల 21 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను కూడా కొన్ని గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరు అవుతానని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు లో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారుల పైననే ఉందని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. అధికారులు ఆమోదించిన జాబితాలలో అనేకమంది అర్హుల పేర్లు లేవని ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులందరి పేర్లను జాబితాలో చేర్చి వాటిని గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని గ్రామసభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. తాను కూడా గ్రామసభలలో ఆకస్మికంగా పాల్గొంటానని వెల్లడించారు. అధికారులు గ్రామ సభలలో ఆమోదించిన జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా పంపాలని కోరారు. గ్రామ సభలలో అర్హులైన వారి పేర్లను జాబితాలోకి చేర్చడంలో ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్వయంగా గాని, లేదా 83280 09760 ఫోన్ నెంబర్ ద్వారా గాని ఫిర్యాదులు చేయాలని అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# యువరైతు ఆత్మహత్య



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 20:** అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి,శేఖర్ రెడ్డి (32)సం"అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన సోమ వారం మధ్యాహ్నం 12గంటలకు చోటుచేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మానవపాడు గ్రామానికి చెందిన బొంకూరు శేఖర్ రెడ్డి గత మూడేళ్ళ నుండి పంటలు పండిస్తూ దిగుబడులు రాక అప్పుల్లోకురుకుపోయాడు ఈ సారైనా పంటలు బాగా పండితే అప్పులు తీర్చుదామని అనుకున్నాడు.ఆర్డీఎస్ కు సాగునీరురాకపోవడం మిర్చి పంటకు పూర్తిగా తెగులు వ్యాపించడంతో మిర్చి పంట ధరలు తగ్గడం పూర్తిగా నష్టం వాటిల్లింది.ఈ సంవత్సరం కూడాపంటలురాకపోవడంతో అప్పు ఎలా తీర్చాలో అర్థంకాక మనస్థాపం చెంది తన సొంత పంట పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంటనే ఆసుపత్రికితంలించారు.దీంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

# విమల్ సీడ్స్ వాడండి...అధిక దిగుబడి సాధించండి..

**వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల.**

**పరకాల, జనవరి 20, ప్రజా జ్యోతి.:** మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాలలోని మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్ ద్వారా విక్రయించి గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక మిరపకాయలు పడ్డాయని, అధిక దిగుబడి సాధించవచ్చని, రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. కాత బాగా కాసిందని కింది నుండి పై దాకా ఒకే విధంగా బాగా కాపు కాసి చెట్టు వంగిపోయింది అని అన్నారు. చుట్టు ప్రక్కల 25 గ్రామాల నుండి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంటలకు సంబంధించినటు వంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్, మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి..

**- మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ.**



**పరకాల, జనవరి 20, ప్రజా జ్యోతి.:** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూడాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ రేపటి నుండి 24 వ తారీకు వరకు పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు 4 చోట్ల ప్రజా పాలన గ్రామసభలు ఉంటాయని, ఈ గ్రామ సభలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో ఇదివరకు లిస్టులో పేర్లు లేనట్లయితే ఈ గ్రామ సభలో అర్హులైన వారు అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొని ఈ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని కోరారు.

# మానసిక దివ్యాంగులతో ఎమ్మెల్యే కడియం వివాహ వార్షికోత్సవ వేడుకలు.






**మల్లికాంబ మనోవికాస కేంద్రానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం.**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 20, ప్రజా జ్యోతి.:** హనుమకొండ, బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి - వినయ రాణి దంపతులు మానసిక దివ్యాంగులతో కలసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులు నా కుటుంబ సభ్యులని వారి మధ్య ఈరోజు వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచారు. కడియం ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి పండగ, పుట్టినరోజులు, పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడమే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. పెద్ద మొత్తంలో ఖర్చులు పెట్టి జల్సాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి ఎంతో మంది దివ్యాంగులు ఉన్నారని, పుట్టినరోజులు పెళ్లిరోజులు గొప్ప పండుగలు జరుపుకునే వారు ఈలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తే నిర్వాహకులకు కాస్త ధైర్యం ఉంటుందని సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా మా కుటుంబ సభ్యులందరూ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యంగులకు అందిస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహలను ఎమ్మెల్యే అభినందించారు. చిన్నారులందరు భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. చిన్నారులతో కలసి కేక్ కట్ చేసారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే కడియం దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనవిగసకేంద్రం ఫౌండర్ రామలీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు.



**- బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్.**

**పరకాల, జనవరి 20, ప్రజా జ్యోతి.:** వెల్లంపల్లి రోడ్డులో డివైడర్ పై కట్ రౌతుతో నిర్మిస్తున్న క్రమంలో దామెర చెరువువద్ద వున్న యూ టర్న్ చిన్నగా ఉండి తరుచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆ యూ టర్న్ ను 30 ఫీట్లుకు పెంచాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మకు బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజులు నిరంజన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం దంపతులు.



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 20, ప్రజా జ్యోతి. :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి రోజు సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఈవో ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వినయ రాణి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెక్కిరిస్తున్న క్రీడా ప్రాంగణాలు..









**సౌకర్యాల కొరతతో వెలవేళబోతున్న ప్రాంగణాలు**

**అధికారుల పర్యవేక్షణ కరువు**

**మంగపేట, జనవరి 20(ప్రజా జ్యోతి ):** గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో యువతను,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి,క్రీడల్లో రాణించేందుకు వీలుగా గత ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఆటలపై మక్కువ పెంచి, క్రీడల్లో రాణించాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగానే మిగులుతున్నాయి. ప్రతీ పంచాయతీలో కచ్చితంగా క్రీడా మైదానం ఉండాల్సిందేనన్న ఉద్దేశంతో రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు వెచ్చించి నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలు పేరుకు మాత్రమే అన్నట్లు ఉండటంతో అతీ గతీలేకుండా పోతున్నాయి. నిర్వహణ లోపం తో అవి నిరుపయోగంగా మారుతున్నాయి.ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.కొన్ని పాఠశాల పరిధిలో ఉన్న గతంలో మైదానాలకు బోర్డులు తగిలించారనే విమర్శలు ఉన్నాయి.బోర్డులు తగిలించిన కనీస సౌకర్యాలు,శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల ఏర్పాటు వంటివి లేకపోవడంతో క్రీడా మైదానాలు నిరుపయోగంగా మారాయి.కొన్ని క్రీడా మైదానాల్లో రెండు పోల్స్,ఎక్సర్‌సైజ్ బార్‌లను ఏర్పాటు చేసి వదిలేశారు.ఆటలు ఆడే పరిస్థితి లేదు. చాలా ప్రాంగణాలు చెట్లు,పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉన్నాయి.క్రీడా మైదానాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అలంకారంగా మారాయి.క్రీడా మైదానాలకు కేటాయించిన ధనం వృధా అయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వసతుల్లేవ్.. క్రీడా సామాగ్రి జాడేల్లేవ్..!?**

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చదును పేరుతో డోజర్లతో నాలు గుసార్లు అటూ ఇటూ తిప్పి,పెద్ద పెద్ద బోర్డులు మాత్రమే తగిలించారు.కానీ క్రీడా ప్రాంగణాలో అవసరమైన క్రీడా సామాగ్రి ,వసతులు కల్పించలేదన్న వాదనలో స్తున్నాయి.క్రీడా ప్రాంగణాల చుట్టూ వేప,గుల్మార్, కానుగ,చింతతో పాటు పలురకాల నీడనిచ్చే మొక్కలు నాటాలి. వాటిని ఎక్కడా నాటలేదు.కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి.కొన్నింటిని పశువులు మేయడం గ్రౌండ్లన్నీ కళా విహీనమయ్యాయి.కొన్ని క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది.అరకొర ఏర్పట్లతోనే పలుచోట్ల బిల్లులు చెల్లించినట్లు చర్చించుకుంటున్నారు.



**బీఆర్ఎస్ ప్రచార ఆర్భాటం కోసమే:** గుగ్గిళ్ల సురేష్ మాదిగ

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రచార ఆర్భాటం కోసమే తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.చాలా గ్రామాల్లో నాంకే వాస్తుగా ఏర్పాటు చేశారు. యువత క్రీడల్లో రాణించుటకు మైదానంలో పరికరాలు లేవు.పెద్ద బోర్డు,రెండు గొట్టాలు పెట్టి వదిలేశారు.క్రీడా ప్రాంగణాలు వెక్కిరిస్తున్నాయి.వీటితో క్రీడాకారులు అయిపోతారా.. ఊతమేదని యువత ప్రశ్నిస్తుంది. అధికారులు పంపిణీ చేసిన క్రీడా సామాగ్రి యువతకు,క్రీడాకారులకు పంపిణీ జరిగిందా అనే పశ్న వినిపిస్తుంది.ఇప్పటికైనా అధికారులు క్రీడా ప్రాంగణాల్లో వసతులు,పరికరాలను క్రీడాకారులు వినియోగి ంచుకునేలా చూడాలి.

**ప్రతి ఒక్కరూ క్రీడా ప్రాంగణాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో భద్రు నాయక్**



క్రీడా ప్రాంగణాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భద్రునాయక్ అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన క్రీడా ప్రాంగణలను గ్రామాల్లోని యువత ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోలేకపోవడంతో అందులో చెట్లు పెరిగాయి త్వరలో నే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా చెట్లను తొలగించి అందుబాటులో కి తీసుకోని వస్తామని తెలిపారు.గ్రామాలకు క్రీడా సామాగ్రి తో కూడిన కిట్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటివి అందించలేదు .కొన్ని ప్రాంగణాలను క్రీడాకారులు వినియోగించుకుంటున్నారు.మరికొన్ని ప్రాంగణాలను క్రీడాకారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం.ప్రతి ఒక్కరూ ప్లే గ్రౌండ్ ను సద్వినియోగం చేసుకోవాలి.

# వినతులు త్వరితంగా పరిష్కరించండి



**- బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్ సిటీ, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి (గ్రీవెన్స్) వినతులు త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 23, హెల్త్%ఊ% సానిటేషన్ 07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 11, టౌన్ ప్లానింగ్ 30, మంచినీటి సరఫరా 02, జనరల్ 04 మొత్తం 77 ఫిర్యాదులు వచ్చాయి. ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా. రాజిరెడ్డి, సిహెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు .

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- మండలంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి సంక్షేమం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్





**తుంగతుర్తి, జనవరి 20, (ప్రజా జ్యోతి):** ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల్లో భాగంగా చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్ అన్నారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ... తుంగతుర్తి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే సహకారంతో మండలంలో అర్హులైన ప్రతి ఒక్క ఇంటికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, తదితర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# నేటి నుంచి 24 వరకు గ్రామపంచాయతీలో గ్రామసభలు

**ఆత్మకూర్ ఎం జనవరి 20(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులను ఈనెల 16 నుండి మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు లబ్ధిదారులను పారదర్శకంగా చేపట్టి అట్టి పరిశీలన చేసి జాబితాను ఈనెల నేటి నుంచి 24 వరకు ప్రతి గ్రామంలోనూ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో పరిశీలన చేసిన జాబితాలో గ్రామ సభ నిర్వహించబడుతారు. గతంలో ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులు అదే విధంగా గతంలో పెండింగ్ ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించడం జరుగుతున్నదని గతంలో ఎవరికైనా ఈ పథకాలను దరఖాస్తు చేయని వారు ఉంటే గ్రామసభ యందు దరఖాస్తులు అందజేయాలని ఇట్టి కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి రాజారామ్ విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగా అధికారులుగా తాసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో రాములు నాయక్ ఎం అపర్ణ ఎం ఏ ఓ సయ్యద్ సఫియుద్దీన్ నాయబ్ తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు..

# హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో ఏవియం విద్యార్థి ప్రతిభ



**నకిరేకల్, జనవరి 20 (ప్రజా జ్యోతి):** ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ ఏవియం స్కూల్ కు చెందిన జరవత్ కృష్ణుడు 9వ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చరని ఏవియం విద్యా సంస్థల అధినేత కందలపాపిరెడ్డి తెలిపారు. సోమవారం ఆ విద్యార్థిని షాలువతో సత్కరించి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పిఈటి నిమ్మల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతు హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్

**నకిరేకల్, జనవరి 20 (ప్రజా జ్యోతి ) :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రైతులకు యువతకు మహిళలకు పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితమైన ఉద్యోగులకు నియామక పత్రాలను మాత్రమే ఇచ్చిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందేదుకు కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పేర్లతో సర్వేలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలుపొందేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై బిఆర్ఎస్ జంగ్ సైరన్ మోగించిందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈనెల 21న బిఎస్ఆర్ రైతు మహాధర్నా ను నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు ఊట్కూరు ఏడుకొండలు, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నూక సైదులు, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, జి శ్రీనివాస్, మాధగోని అరుణ్ కుమార్, గుండాల మల్లేష్, జమాల్ పాషా, అనంతుల సతీష్, చౌగోని శంకర్, గిద్దె అంజయ్య, మండలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి

అర్హుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

నేటి నుండి నిర్వహించే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

గ్రామ సభలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి, అర్హుల జాబితాలో పేర్లు లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని, నేటి నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమె మాట్లాడుతూ గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు, పరిసరాలను శుభ్రత, ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని, అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు. అన్నీ పథకాలకు సంబంధించి టాకింగ్ పాయింట్స్ ను అలాగే,ఆయా పథకాల కింద అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి విని పించి గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు. గ్రామసభల లో తీర్మానం నమోదు చేయడం, అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని, ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకంలో భాగంగా గ్రామ సభలలో వ్యవసాయ యోగ్యం కానీ, అర్హతలేని జాబితాను చదివి వినిపించాలని చెప్పారు. అలాంటి వాటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేసుకొని గ్రామసభ తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో లాగిన్ ద్వారా జిల్లా స్థాయికి, తద్వారా రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఇదివరకే ఉన్న రేషన్ కార్డులలో కొత్తగా పేర్లను జోడించేందుకు తహసిల్దారు లాగిన్ ద్వారా డిఎస్ఓ, జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో పేర్ల జోడింపుకు సుమారు 77000 దరఖాస్తులు లాగిన్ లో ఉన్నాయని, వీటన్నింటిని గ్రామసభలలో చదివి వినిపించి ఒకవేళ ఎవరైనా లేనట్లయితే గ్రామసభ ఆమోదంతో అలాంటి పేర్లు తీసివేయాలని చెప్పారు. అలాగే రేషన్ కార్డుల కోసం ఎవరైనా దరఖాస్తు ఇస్తే తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు ఇస్తే స్వీకరించాలని చెప్పారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్రస్థాయి నుండి వచ్చిన అర్హుల జాబితాను చదివి వినిపించాలని, ఒకవేళ ఈ పథకం కింద అర్హుల జాబితాలో పేర్లు ఉండి ఎవరికైనా భూమి ఉన్నట్లు తెలిసి అభ్యంతరాలు వస్తే ఆభ్యంతరాలను స్వీకరించి పది రోజుల్లో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచొద్దని, జిల్లా స్థాయి ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించాలని, ఒకవేళ రాష్ట్ర స్థాయికి పంపించేవి రాష్ట్ర స్థాయికి పంపించాలని చెప్పారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా అన్ని బృందాలకు వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో కొత్త దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, గ్రామ సభల సందర్భంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి గ్రామ సభల నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 105 మంది దరఖాస్తుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.





# ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేయడమే కల్లూరు యాదగిరి కి మనం అర్పించే ఘనమైనజోహార్లు



**నార్కట్ పల్లి జనవరి 20( ప్రజా జ్యోతి ):** ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేయడమే సిపిఎం శ్రేణులు కల్లూరు యాదగిరి గారికి అర్పించే ఘనమైన జోహార్లని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశములు అన్నారు. ఆయన గృహంలో జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆయన పార్టీవదేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. రైతు సంఘం అఖిలభారత మీటింగ్లో ఉన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, యాదగిరికి సంతాపం ప్రకటించారు. సోమవారం నాడు సిపిఎం మండల కమిటీ సభ్యులు మరియు నార్కట్పల్లి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. కామ్రేడ్ కల్లూరి యాదగిరి ఏ పార్టీలో ఉన్న పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. ఎల్లారెడ్డి గూడెంలో ఆయన ప్రజాప్రతినిధిగా పేద ప్రజలకు భూములు పంచారని గుర్తు చేశారు. ఆయన నిరంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని పేర్కొన్నారు. బ్రాహ్మణ వెళ్ళాముల ఎత్తిపోతల పథకంలో, యూనివర్సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇప్పించడానికి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ప్రజా ఉద్యమాలు చేసే క్రమంలో పాలకవర్గాలు కేసులు పెట్టి జైల్లో పెట్టిన మొక్కవోని దీక్షతో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనే సర్పంచుగా రెండుసార్లు ఎంపీటీసీగా వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారని చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేశారని, ఆయన సేవలను కోనియాడారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పని చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకే కాకుండా ఎల్లారెడ్డిగూడెం ప్రజానీకానికి తీరని లోటుని అన్నారు. ఆ కుటుంబానికి ప్రజలంతా అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన జోహార్లని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగాఅంతిమయాత్రలో ఎల్లారెడ్డిగూడెంలో వందలాది మంది పాల్గొన్నారు.అంతిమయాత్రలో సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నల్లగొండ యాదాద్రి జిల్లా కార్యదర్శిలు తుమ్మల వీరారెడ్డి, మహమ్మద్ జాంగిర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, నాగర్జున, కందాల ప్రమీల, ప్రభావతి, బండా శ్రీశైలం, మాటూరు బాలరాజు, మేక్ అశోక్ రెడ్డి, జిల్లాల పెంటయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, నర్సిరెడ్డి, మహ్మద్ సలీం, ధన్యంపల్లి సత్తయ్య,మహేష్, జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, బొజ్జ చిన్న వెంకులు శంకరయ్య మాజీ ఎంపీపీలు రేగట్టే మల్లికార్జునరెడ్డి, సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బత్తుల ఊషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, అయితరాజు యాదయ్య, ఫుల్లంల ముత్తయ్య, చెరుకు పెద్దలు, చింతపల్లి బయన్న, కుమ్మరి శంకర్, దండు రవి,కోప్పు శ్రావణ్ కుమార్ , జాల యాదమ్మ, కంర్లమహేశ్వర్, రెడ్డిపల్లి శంకర్ రఘు, భగవంతు రెడ్డి, సత్యం, కట్ట రామచంద్రం, అర్థం శ్రీను, శంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు... పథకాల ఎంపిక నిరంతర పక్రియ...!

అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుంది

రాజకీయ ఒత్తిళ్లకు అవకాశం లేదు.. ఎంపిక పారదర్శకం

- సంయుక్త సమావేశంలో అధికారుల వెల్లడి




**మిర్యాలగూడ, జనవరి 20,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, ఎవరు ఆందోళన చెందవద్దని సంయుక్త సమావేశంలో అధికారులు వెల్లడించారు. పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హరిబాబు అధ్యక్షతన రెవిన్యూ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులపై 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయి లో ప్రత్యేక టీమ్ లతో పరిశీలన చేశామన్నారు. 21 నుండి 24 వరకు గ్రామసభ, వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజల ఆమోదం తీసుకోవడంజరుగుతుందన్నారు.గ్రామసభ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు వ్యక్తం చేయెుచ్చు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం సుమారు 75,800 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పుల కోసం సుమారు 10,300 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా పాలన సందర్భంగా తెల్ల కాగితాలపై ఇచ్చిన దరఖాస్తు లను కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించే సమయంలో కూడా దరఖాస్తులు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో సుమారు 600 ఎకరాలు వ్యవసాయ తర భూములుగా గుర్తించినట్లు తెలిపారు. ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి, 2023 -24 సంవత్సరంలో 20 పని దినాలు చేసి ఉండాలని, వారి పేరిట ఎలాంటి భూములు ఉండకూడదని అలాంటి వారే లబ్ధిదారులుగా గుర్తించబడతారని అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ మాట్లాడుతూ పట్టణంలో 20,725 ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 14,582 మంది అసలు ఇల్లు లేని వారిగా గుర్తించినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం 1605 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. 21 నుండి 24 వరకు రోజుకు 12 వార్డులు చొప్పున వార్డు సభలు నిర్వహించి ఎంపిక చేపడుతామని తెలిపారు. కాగా లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరు ఆందోళన పడవద్దని, పథకం కోసం ఎప్పుడైనా మండల కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో దామరచర్ల, వేములపల్లి, మాడుగులపల్లి తహసీల్దారులు జవహర్లాల్ , సురేష్ కుమార్, పుష్పలత, మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ, ఆర్ ఐ లు బి.సత్యనారాయణ,శ్యామ్, టి. రామకృష్ణ తదితరులు వున్నారు.

# ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, జనవరి 20 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

# లిక్కర్ మీద ఉన్న ఇంట్రస్ట్ కవితకు పసుపు రైతుల మీద లేదు

...పసుపు రైతుల కోసం సుతిలి,దబ్బనం కూడా కవిత ఇయ్యలే

...ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడం హాస్యాస్పదం

...కవితపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ మీద ఉన్న ఇంట్రెస్ట్ పసుపు రైతుల మీద లేదని,నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పసుపు రైతుల కోసం అలుపెరుగని పోరాటం చేశానన్న కవిత మాట్లాడిన మాటలు వింటుంటే ప్రజలు,పాత్రికేయలే కాకుండా టిఆర్ఎస్ నాయకుల సైతం నవ్వుకుంటున్నారన్నారు. ఆమె తీహార్ జైలుకు సైతం పసుపు బోర్డు సాధన కొరకే వెళ్లినట్టు చెప్పుకుందన్నారు. కవిత త్రిముఖ వ్యూహం గురించి మాట్లాడుతుందని,వాళ్ల కుటుంబ త్రిముఖ వ్యూహం ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఆస్తులు కూడబెట్టడం,ప్రజలను హింసించడం,ప్రతిపక్షాలని బెదిరించడం,ఇవే వారి అసలు త్రిముఖ వ్యూహాలన్నారు. ప్రతీ మూడేళ్లకోసారి పసుపు ధర పెరుగుతుందని,అందులో ఎంపీ అర్వింద్ గొప్పతనం ఏమీ లేదని కవిత అన్నారని,మరి కవిత ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు పసుపు ధర ఎందుకు పెరగలేదన్నారు. కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే,అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పసుపు రైతుల కొరకు వేల్పూర్ లో స్పైసెస్ పార్క్ కొరకు 42 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినపుడు,కానీసం ఒక వ్యవసాయాధార పరిశ్రమని కూడా ఎందుకు తేలేక పోయారనని ప్రశ్నించారు. కేవలం మీ కమీషన్లకు భయ బడే పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. ప్రపంచానికి యోగా నేర్పిన రాందేవ్ బాబాని కూడా భయపెట్టిన చరిత్ర కవితదన్నారు. పసుపు శుద్ధి కర్మాగారాలు పెట్టాలంటే,అక్కడున్న అప్పటి ఎంపీ కవిత కి ఆత్మశుద్ధి కావాలని రాందేవ్ బాబా తన శిష్యులతో అన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పసుపు రైతుల గురించి పలువురిని కలిశానని కవిత గొప్పలు చెప్పుకుంటున్నారని,కానీ పసుపు బోర్డు ని సాధించిన తమ నాయకుడు ఏనాడు కూడా తన గొప్పదనం అని పేర్కొనలేదని అన్నారు. పసుపు రైతుల కొరకు కవిత కనీసం సుతిలి,దబ్బనం కూడా ఇవ్వలేదని,కానీ తమ నాయకుడు మాత్రం వందల సంఖ్యలో బాయిలర్లు,పాలిషర్లు,వేల సంఖ్యలో టార్పాలిన్ షీట్లు అందించారన్నారు. తాను పోరాటం చేస్తున్నప్పుడు అరవింద్ కు రాజకీయాలు కూడా తెలియవని కవిత అంటున్నారని,ఆమె తండ్రి కేసీఆర్ కి రాజకీయ జీవితం ఇచ్చిన డి శ్రీనివాస్ కుమారుడైన అరవింద్ కు రాజకీయాలు తెలియవా అని ప్రశ్నించారు. ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని,10 సంవత్సరాల టి(బీ)ఆర్ఎస్ నాయకులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా?అని అంటూనే ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మీ తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ప్రవళిక,మెట్టు విజయ్,సుక్క మధు ,సుధీర్,ఇందిరా,వనిత,బైకాన్ సుధా,సుమిత్ర,ఆకుల హేమలత,సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపరీత అప్పులు చేస్తున్నారు




...బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సిఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపరీత అప్పులు చేస్తున్నారని , ఇన్ని అప్పులు చేసినప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేక పోతున్నారని బిజెపి శాసన సభ పక్ష్ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి జిల్లా కార్యాలయం లో సోమవారం రాజ్యాంగ సంవిధాన గౌరవ ధివాస్ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పసుపు బోర్డు దేశానికే గర్వకారణం అని ఇది సాధించిన ఎంపి ధర్మపురి అరవింద్ కు అభినందనలు తెలిపారు. 13 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో 13 కుంభ కోణాలు ఆధారాలతో సహా బయట పెట్టినా స్పందన లేదన్నారు. ప్రభుత్వ పాలన పూర్తి అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్వార్థం కోసం పనిచేస్తే ?బిజెపి ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. దేశం, కోసం ధర్మం కోసం పని చేసే భాజపా కార్యాకర్తలు, నాయకులు భారత రాజ్యంగం పట్ల విశ్వాసం విదేయత చూపుతారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు కులచారీ దినేష్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి :** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం సంగోజివాడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.గ్రామంలో ఇప్పటి వరకు చాలామంది నిరుపేదలకు, అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇవ్వడం జరిగిందని మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలియచేశారు. ఆనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు లింగం , యూత్ అధ్యక్షులు ప్రశాంత్, సీనియర్ నాయకులు బాలగౌడ్, ఆసిఫ్ , రఫీ, రంరావు , భూమయ్య, సాయిలు, రాజు, లింగం, గణేష్, రాజులు, ఫారూక్, కమలాకర్ రావు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ



– ఎమ్మార్వో రహీముద్దీన్

**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి :** తాడ్వాయి ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు గ్రామసభలు ఉంటాయని తాడ్వాయి తాసిల్దార్ రహీముద్దీన్ తెలిపారు. గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ,లబ్ధిదారుల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తారని తెలిపారు. లబ్ధిదారు లు కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్ ఫోన్ నెంబర్ తెల్ల పేపర్ పై రాసి ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చివరి తేదీ అంటూ ఏమీ లేదని , సంక్షేమ పథ కాలను ఎవరైనా పేరు రాకపోతే అర్హులై ఉన్నవారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని ఆందోళన చెందవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాల నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాజిద్ ఆలీ ఎమ్మార్వో రహీముద్దీన్, ఏపీవో సవిత, మండల అధికారులు ,కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజు రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక పాఠకుల మనలను పొందిందని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాయగలిగే ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, కంది విట్టల్, గనిశ్యం కిషన్ రావు, మ్యడం బాలయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు సొంటికీ భీమయ్య, సంతోష్ రెడ్డి, పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు





కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, జనవరి 20 :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి శకటాలను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు గృహాజ్యోతి, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రాధాన్యతను చాటేలా శకటాలను ప్రదర్శించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 22వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జాతీయ భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని శివాజీ నగర్ లో గల రామకృష్ణ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మైనర్లు బైకులు డ్రైవ్ చేయొద్దని సూచించారు. హెల్మెట్, లైసెన్సులు సరైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ఐరాడ్ జిల్లా మేనేజర్ వర్షా నిహాంత్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమం లో మాదిగ యువకుల పాత్ర పెంచాలి

– సన్నాహా ప్రదర్శన నిర్వహించిన ఎమ్మార్పీఎస్

–లక్ష డప్పులు వెయ్యి గొంతులు విజయవంతం చేయాలి




**నాగరెడ్డిపేట్,జనవరి20 (ప్రజాజ్యోతి):** లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమం లో మాదిగ యువకులు పాత్ర ఎక్కువగా ఉండేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుంటోల్ల యాదయ్య,నాయకులు కంతి పద్మా రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి, ఆత్మకూర్ బాబురావు మండల అధ్యక్షులు తొంట సాయిలు అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల సన్నహ కళా ప్రదర్శనను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయము నుండి పెట్రోల్ పంపు మీదగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూలమాలలు వేసిఅంబేద్కర్ కు నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని దానికి తగిన ఏర్పాట్లు చేసుకొని తరలి రావాలని కోరారు. తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలు చైతన్యవంతం కావాలని సూచించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒకరు భుజానికి ఒక డప్పు వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈపాటికి గ్రామాలలో సన్నాహా కార్యక్రమాలు నిర్వహించామని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దాసరి సాయిలు. ఎల్లమ్మలశ్రీను. మండల అధికార ప్రతినిధి లింగమ్మోళ్ల ఊషయ్య, రాజు పెంటయ్య, బాలుగళ్ల సంజీవులు.జగ్గని సంజీవులు,చిందు కళాకారుడు ప్రవీణ్ ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం నుండి శ్రీశైలం 23వ పాదయాత్ర



**జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరా సంగం మండల కేంద్రమైన గల శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయం నుండి క ర్నూల్ జిల్లాలో గల అత్యంత ప్రసిద్ధిచెందిన శ్రీ బ్రమ రాంభ మల్లికార్జున స్వామి మహాక్షేత్రం శ్రీశైలం వరకు 23వ మహా పాదయాత్రను తేది 20/01/2025 నాడు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని కోరుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వ హిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు శ్రీశైలం మల్లికార్జున స్వామి మీద విశ్వా సంతో తమ కోర్కెలు తీర్చాలని కొందరు తమ మొక్కులు చెల్లించేందుకు మరి కొందరు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు.

# పేదల వైద్యానికి భరోసా



### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
### డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )**సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు కె.గోవర్ధన్ కి రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, చిరాగ్ పల్లీ మాజీ సర్పంచ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పాల్గొన్నారు.

# ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్ని కటింగ్ లే

### ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజానికి ఒరిగింది ఏమిటి ?
### మాజీ తాజాసర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్



**జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మాజీ తాజా సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ మాట్లాడుతూ రుణమాఫీ కటింగ్, రైతు భరోసా కటింగ్, సాగునీళ్లు కటింగ్ కరెంటు కటింగ్ కేసీఆర్ కిట్ కటింగ్ న్యూట్రిషన్ కిట్ కటింగ్ తులంబంగారం కటింగ్, మహాలక్ష్మి రూ.2500 కటింగ్ ఫించను రూ. 4000 వేలు కటింగ్ రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు కటింగ్ జాబ్ క్యాలెండర్ కటింగ్, ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు కటింగ్ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు కటింగ్ తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు ? 25 వేల పింఛను కటింగ్, ఉద్యమ కారులకు 250 గజాల ఇళ్ల స్థలం కటింగ్, రైతులకు రూ.3 లక్షల వడ్డీ లేని రుణాలు కటింగ్, భూమిలేని రైతులకు సైతం రైతు బీమా కటింగ్, నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్.. రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణం కటింగ్ నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి కటింగ్ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం కటింగ్, ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనం కటింగ్, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ.10 వేలకు పెంపు కటింగ్ 50 ఏళ్లు పైబడిన జానపద కళాకారులకు రూ. 3 వేల పెన్షన్ కటింగ్ రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం మరియు కమీషన్ కటింగ్ ఆర్టీసీ విలీన ప్రక్రియ కటింగ్ ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి రూ.12 వేలు కటింగ్ విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నెట్ కటింగ్, కౌలు రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు కటింగ్, 200 యూనిట్లు ఉచిత కరంటు కటాఫ్ రూ.500 గ్యాస్ సిలిండర్ కటాఫ్ రైతుకూలీలకు ఏడాదికి రూ.12 వేలు కటాఫ్ ఆఖరుకు ఇందిరమ్మ ఇళ్లకు కటాఫ్ పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లకు కటాఫ్ ఎందుకు ? అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు కట్టించి ఎందుకు ఇవ్వరు ? డబల్ బెడ్రూంలకు మూడు రంగులు వేసి మురి పిస్తున్న కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు.

# గుణాత్మక విద్యను పెంపొందించాలి



### మండల విద్యాధికారి మేడంమోహన్

**మెదక్ (ప్రజాజ్యోతి )** హవేలీ ఘన్పూర్ మండల విద్యాధికారి మధుమోహన్ ఆధ్వర్యంలో సోమవారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ ,నాగులు మీరా సమక్షంలో అన్ని యూనియన్ల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల తో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు ,ఇందులో భాగంగా మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో గుణాత్మక విద్యను పెంపొందించడానికి విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడానికి మండల స్థాయిలో విషయాల వారీగా పోటీ కార్యక్రమాలను ఫిబ్రవరి 14 నిర్వహించాలని చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగులో చదవడం,రాయడం ,ఇంగ్లీషులో చదవడం ,రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలపై ఒలంపియాడ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడం ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనేలా నిర్వహించాలని తీర్మానించారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ
### గ్రామ/వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి ) జనవరి 20,** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవోలు,, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తోన్న క్షేత్రస్థాయి సర్వే పరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారు.అదే విధంగా గ్రామ సభలు/వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా, మీ-సేవా కేంద్రాల ద్వారా, ఎంపిడిఓ కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు.రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వే తీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామ/వార్డు సభల నిర్వహణకు బ్యానర్ లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్లో అన్ని మండలాల తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్స్ అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### 102. దరఖాస్తులు స్వీకరణ
### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి )** ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారులు కృషిచేసి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి-38 , ఇందిరమ్మ ఇండ్లు-11, రుణమాఫీ-03 రేషన్ కార్డుల కొరకు-10, ఇతర సమస్యలు -40 సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి




### బాలిక సాధికారత దిశగా కృషి చేయాలి
### భేటీ బచావో బేటి పడావో కు విస్తృత ప్రచారం కల్పించాలి
### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ (ప్రజాజ్యోతి జనవరి 20,** జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం మరియు మిషన్ శక్తి ఆధ్వర్యంలో సోమవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై సమన్వయ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, , అదనపు ఎస్పీ మహేందర్ ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖలతో సమన్వయ ఏర్పాటు చేసుకుని ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో ఆడపిల్లలని స్మృతి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షణ పై ప్రజలకు వివరిస్తూ బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. బాలికల మెరుగైన రక్షణలో వారి విద్యను ప్రోత్సహించడంలో లింగ వివక్షతతో కూడిన సెక్స్ ఎంపిక పద్ధతులను నిరోధించడంలో గణనీయమైన కృషి చేసిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడానికి కార్యచరణ ముమ్మరం చేయాలన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, సిడిపిఓ లు, సఖి మహిళా సాధికారత బృందాలు పాల్గొన్నారు.

# జనవరి 23న మెగా జాబ్ మేళా



### టిజి ఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్, జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )** సోమవారం టిజి ఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్ సమావేశంలో మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ మంత్రి వర్యులు, మాజీ ఎమ్మెల్సీ దివంగత ముహమ్మద్ ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థం, ఒక గ్రాండ్ మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుందని అన్నారు. జనవరి 23న జహీరాబాద్లో ఈ కార్యక్రమం గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టిజి ఐడిసిమాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని డెక్కన్ బ్లాస్టర్ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్, మనన్ ఖాన్, పర్య వేక్షిస్తారు. ఇందులో 100 పైగా కంపెనీస్ పాల్గొంటాయి. అన్ని రకాల కంపెనీలు ఎక్కువగా పాల్గొంటున్నాయి మరియు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫార్మా, వ్యవసాయం, అకౌంటెంట్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ ఉద్యోగాలు, అమ్మకాల ఉద్యోగాలు, ఫార్మసీ వంటి అన్ని ప్రొఫెషనల్ కోర్సులు, లాజిస్టిక్స్ ఉద్యోగాలు, కార్ డ్రైవర్ ఉద్యోగాలు, ఎక్కువ కంపెనీలు ఆఫర్ లెటర్ తో పాల్గొన బోతున్నాయి.

# క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది.

### మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం

**అల్లాదుర్గం జనవరి 20 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. క్రీడలతో శరీరక దారుఢ్యం, తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బసన్న గారి బాల కిషన్ లు అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని గత వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా అల్లాదుర్గం క్రికెట్ జట్టు, విన్నర్ కాగా జోగుపేట టీం రన్నర్ ఆఫ్ గా నిలిచింది. మొదటి బహుమతి పదిహేను వేల తోపాటు ట్రోఫీని అల్లాదుర్గం జట్టుకు, బలరాం అందించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. తనకు నచ్చిన ఆటలో అంకిత భావంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. మారుతున్న జీవన విధానంలో క్రీడలు చాలా అవసరమని ఆరోగ్యానికి ఎంతో మేలు ఉంటుందని, గెలుపు ఓటేమిలు సహజమని స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్



### గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )** టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన కలెక్టర్, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాబితా చదివి వినిపించి తుది జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి డివిజన్ లో సి సి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 98 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..శిల్పా గార్డెన్స్, క్రాంతివనం,ఎన్ కె ఆర్ ఫ్రైడ్ కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,



పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సయ్యద్ నయీమ్, కుటుంబరావు, రవికిరణ్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామ్ కిషోర్ యాదవ్, హరి, రామలింగేశ్వర రావు, సందీప్, సురేష్ బాబు, క్రాంతివనం అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, మర్రి రెడ్డి, తిప్పన, ప్రకాష్ రెడ్డి, వివెన్ రెడ్డి, రాజశేఖర్, దీపక్ మరియు శ్రీనివాస్, మల్లేష్, విజయ్, పవన్, ఫకృద్దీన్, తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ మంజుల రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ కె ఎస్ ఆర్ ఎనక్లేవ్ కాలనీలలో రూ.1 కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,రాగం నాగేందర్ యాదవ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ....భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు,మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో సోమవారం శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఏ చిన్న



సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ సుబ్రమణ్యం, మరియు నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమం



**ముషీరాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమాన్ని సోమవారం కాలేజీ క్యాంపస్ లో ఘనంగా నిర్వహించినట్లు మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ రావు(ఐఆర్ఎస్), గౌరవ అతిథులుగా హిందీ మిలాప్ మేనేజింగ్ ట్రస్టీ విస్మా వీర్, సింధు హాస్పిటల్స్ మెడికల్ ఇమేజింగ్ చీఫ్ డా.జ్వాలా శ్రీకళ, పారిశ్రామికవేత్త సుభాష్ గోయెంకా తదితరులు హాజరైనట్లు చెప్పారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు



**కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ చీఫ్ విప్ శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , కమీషనర్ సాబేర్ అలి , మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భవ్యాస్ ఆనందం అపార్ట్మెంట్స్ నుండి హిల్ కౌంటీ వరకు మూడు బిట్ల రోడ్ డివైడర్స్, హిల్ కౌంటీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు రెండు బిట్ల డివైడర్స్,15,16%ఽ%20 డివిజన్ల పరిధిలో జయదీపిక నుండి పూజిత ఎంక్లేవ్ వరకు కుడి,ఎడమ వైపు సీసీ రోడ్డు,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వద్ద బీటీ రోడ్, అండర్ మున్సిపల్ ఫండ్స్ ప్రగతి నగర్ మెయిన్ రోడ్ 2,3,4,5,6, 22, 23, 24%ఽ%25 డివిజన్ల సంబంధిత బీటీ రోడ్,2వ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ కమాన్ నుండి లోహిత అపార్ట్మెంట్ వయా శ్రీ కృష్ణ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్. ఎం. సి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, న్ ఎం సి ఆయ విభాగాల అధికారులు, మరియు సిబ్బంది,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి



మంత్రి దామోదర్ రాజనర్సింహ

6 గ్యారంటీల్లో భాగంగా జనవరి 26 నుండి నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కృషి

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.

రాయికోడ్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి.

**సంగారెడ్డి జనవరి 20(ప్రజా జ్యోతి)** రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్,వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, సభ్యులు గా, పి బసవంతరావు,ఉప్పరి విటల్,కృష్ణవేణి, బి నర్సయ్య, జొన్నాడ దత్తరెడ్డి లు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ హాస్పిటల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలందేల చర్యలు చేపట్టిందన్నారు.రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.రాయికోడ్ ఆలయ అభివృద్ధి కోసం గతంలో విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయున్నట్లు మంత్రి తెలిపారు. రాయికోడు, కప్పాడ్ చౌరస్తా రోడ్డు 20 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాయికోడ్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు కృషి చేయునట్లు మంత్రి తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాల, మోడల్ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయునట్లు మంత్రి తెలిపారు. తన కార్యకర్తలు సర్పంచ్లు, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా ఎదగడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కార్యకర్తలకు సూచించారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని,ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రాంతం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు రాయకోడ్ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయునట్లు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మండల ప్రత్యేక అధికారి/ జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,ఆలయ ఈవో శివ రుద్రయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపురి కాలనీలో అపోలో ఫార్మసీ నీ ప్రారంభించిన కొమ్మిరి శెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,జనవరి 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా.ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం నిర్వాహకులు సాయిబాబా ని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఓఓ రామ్ మోహన్,సిఓఓ ప్రసాద్,మేనేజర్ కృష్ణ,సిఓఓ రెడ్డప్ప రెడ్డి,రామ్ కుమార్ డీజీమ్,సుబ్బారెడ్డి డీజీమ్,గంగి రెడ్డి డీజీమ్,నాగరాజు మేనేజర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దార్గుపల్లి నరేష్, ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విగ్నేష్ గౌడ్ విరాళం



- ఆలయ కమిటీ సభ్యులకు 51 వేల చెక్కు అందజేత

**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ 51 వేల రూపాయల చెక్కును సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలయాలు భక్తి భావనకు ఆధ్యాత్మిక కేంద్రాలు అన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని తంగడపల్లి మాజీ సర్పంచ్ సత్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు, రాఘవేందర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, సుధాకర్ చంద్రయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, స్వతంత్ర రిపోర్టర్ రాఘవేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన ఆటోమోటివ్ శ్రేణిని ప్రదర్శించిన ఎల్గీ




**ముషీరాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ గ్యారేజ్ పరికరాల తయారీదారు, ఎల్జీ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఏటీఎస్ ఎల్గీ, భారత్ మొబిలిటీ ఎక్స్పో-2025లో అధునాతన ఆటోమోటివ్ సర్వీస్ సొల్యూషన్ల యొక్క అద్భుతమైన శ్రేణి 'ది ఆటో ఎక్స్పో కాంపోనెంట్స్ షో-25'ను ప్రదర్శించిందని ఏటీఎస్ ఎల్గీ ఎండీ ప్రవీణ్ తివారి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 21 వరకు యశోభూమిలో జరిగిన ఆటో ఎక్స్పో కాంపోనెంట్స్ షోలో ఆవిష్కరించినట్లు తెలిపారు. అత్యాధునిక, స్థిరమైన, విశ్వసనీయ పరిష్కారాలతో ఆటోమోటివ్ సేవా పరిశ్రమను పునర్నిర్వచించడమే తమ దార్శనికత అని అన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసాము

పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శ్రీమతి శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన కౌన్సిల్ యొక్క చివరి సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. దుందిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఏమ్మెల్యే కేపీ వివేకానంద మరియు కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చెయ్యాల్సి ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంతన లేకుండా కృషి చేశామని మరోసారి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా



ముందుకు సాగుతామన్నారు. అనంతరం సభ్యులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, బొంగునూరి రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, బొంగునూరి నవిత సీనివాస్ రెడ్డి, శివానురి



నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.సురేందర్ నాయక్, మేనేజర్, ఆర్.వో. ప్రభాకర్, మరియు మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి...



**సుల్తానాబాద్, జనవరి 20 ( ప్రజా జ్యోతి ) :** నవంబర్ 7 2024 కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలుర స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం సంప్రీత్ ఏడవ తరగతి విద్యార్థి ఈనెల 21,22,23 తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి కి ఎంపిక కావా లని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళిక



## జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్ జనవరి 20(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతట అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని గౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా జట్టుకు గోల్డ్ మెడల్స్



**కరీంనగర్ టౌన్,జనవరి 20,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన 46వ తెలంగాణ స్టేట్ లెవెల్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో కరీంనగర్ జిల్లా జట్టుకు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ సోమవారం తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా పై ఫైనల్ లో 18- 16 స్కోర్ తో గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్,డిఆర్ఓ పవన్ కుమార్,బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్,ఎస్జిఎఫ్ఐ వేణు మాధవ్,సంయుక్త కార్యదర్శి నెమలికొండ ప్రభాకర్,రెఫరీస్ బోర్డు కన్వీనర్ ఇంద్రసేన రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మానస వికలాంగులకు అన్నదానం చేసిన దంపతులు



**సుల్తానాబాద్ జనవరి 20(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి సోమవారం వనజ – వెంకటరమణ దంపతులు అన్నదానం చేశారు.. సుల్తానాబాద్ లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉంటున్న వికలాంగులకు వీరు అన్నదానం చేసి వారికి ఆశీస్సులు అందజేశారు వెంకటరమణ వనజా దంపతుల కుమార్తె స్రవంతి నాగేంద్రబాబుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు ఇలా ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అయిన శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు కందునురి కుమార్, భాగ్యలక్ష్మి, సదయ్య సతీష్ శ్రీను, గజ బింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 100 సంవత్సరాల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన రాజకీయ పార్టీ సీపీఐ..





## రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మండలంలో మళ్ళీ ఎర్రజెండా ఎగురవేయాలి...

## సీపీఐ శ్రేణులకు జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు...

**చిగురుమామిడి జనవరి 20(ప్రజా జ్యోతి):** భారతదేశ గడ్డపై వందేళ్ల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు. ర్యాలీ అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో దోపిడీ లేని,అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక,ప్రజా దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాల కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐ అని, వేలాదిమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేటికీ సిపిఐ మనుగడ కొనసాగుతుందని,దేశంలో 530 కి పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాలని పోరాటాలు నిర్వహించినదని,వర్గ దోపిడీకి పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టించే పార్టీ సిపిఐ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత కార్మికులకు అన్ని వర్గాల ప్రజలకు,భారత రాజ్యాంగానికి లోబడి పౌరులకు హక్కులు కావాలని, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం దేశ పాలకులపై అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని, దేశంలో రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు చట్టం లాంటి అనేక ప్రజలకు ఉపయోగపడే విధంగా సిపిఐ పోరాటాలు నిర్వహించి సాధించిన విజయాలుగా చెప్పవచ్చని, దేశంలో ఉన్న ప్రజానీకం స్వేచ్ఛగా తమ హక్కుల కోసం ప్రశ్నించే తత్వాన్ని కలిగించినది ఎర్రజెండా నేననిపార్టీ. దేశంలో 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ సిపిఐ అని,1925లో ఆవిర్భవించిన సిపిఐ 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ నేపథ్యంలో సంవత్సరం పాటు ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటామని, 100 సంవత్సరాల ఉద్యమాలను పోరాటాలను,విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలంలో మండల ఆవిర్భావం నుండి కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్నదని, అలాంటి మండలంలో గతంలో మండల పరిషత్ అధ్యక్షులుగా జెడ్పిటిసిగా అత్యధిక సర్పంచులుగా ఈ మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసింది సిపిఐ ప్రజాప్రతినిధులైనని, తిరిగి మళ్లీ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మండలాన్ని కైవసం చేసుకుని మండలంలో ఎర్రజెండా ఎగురవేయాలని వెంకటరెడ్డి సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీపీఐ కి చిగురు మామిడి మండలం గుండెకాయ లాంటిదని అలాంటి మండలంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మండలంలో అనేకమంది అమరవీరులు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన చరిత్ర ఉందని, అమరవీరుల త్యాగాల ను స్మరించుకుంటూ సిపిఐ ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గత వైభవాన్ని తీసుకురావడం కోసం స్థానిక నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా పార్టీ వైపు నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెళ్ళి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, , ఇల్లందుల రాజయ్య,బోయిని పటేల్,బూడిద సదాశివ,ఎనగందుల రాజయ్య,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ ఆలేటి రాజిరెడ్డి,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ లు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవి విరమణ వయసు పెంపుదల వద్దు





**చొప్పదండి ,జనవరి 20 ( ప్రజా జ్యోతి):** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చొప్పదండి మండల శాఖ సమావేశం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇటీవల చాలా పత్రికల్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచుతున్నట్లు వార్తలు వస్తున్నాయనీ, దీనిపైన ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎవరు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఇవాళ ఉద్యోగులు ఎవరు పదవి విరమణ వయస్సును పెంచాలని కోరుకోవడం లేదనీ, ఇది భవిష్యత్ తరాలకు లేదా నిరుద్యోగ యువకులకు గొడ్డలి పెట్టు లాంటిదనీ అన్నారు. అనేక మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్ల వెంట వేలాది రూపాయలు ఖర్చుపెట్టి తిరుగుతున్నటువంటి సందర్భంలో ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం వల్ల ఇది నిరుద్యోగతను పెంచుతుందన్నారు. ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసును పెంచే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కానిగ%శీ%టి రాజమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల అనేక బిల్లులు గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉంటున్నవనీ తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసినటువంటి ఉపాధ్యాయుల పేన్షనరీ బెన్ఫిట్స్ కూడా లక్షలాది రూపాయలు పెండింగ్లో ఉన్నాయనీ, చాలామంది కూతుర్ల వివాహాలు , ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకో లేకుండా అప్పుల పాలైనటువంటి పరిస్థితి ఉన్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు ఉద్యోగ విరమణ చేసిన పెన్షనరీ బెనిఫిట్స్ ను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. డి.టి.ఎఫ్. జిల్లా శాఖ కార్యదర్శి సముద్రాల అంజయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం దాటిందనీ, ఎన్నికలకు ముందు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తా అనే హామీ ఇచ్చినటువంటి ప్రభుత్వం మరి ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయి, నాలుగు డీఏలు విడుదల చేయనటువంటి పరిస్థితి ఉన్నదన్నారు. డిఎ లు వెంటనే విడుదల చేయాలనీ,అలాగే గత ప్రభుత్వం పిఆర్సి కమిటీని వేసి రెండు సంవత్సరాలు కావస్తున్నందున ఆ కమిటీ రిపోర్టును తెప్పించుకోకపోవడం శోచనీయమన్నారు. వెంటనే పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో చొప్పదండి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖకు నూతనంగా కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా గుర్రాల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉత్కం వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా ముద్దసాని శ్రీనివాస్ , గట్టు జయలక్ష్మి , కార్యదర్శులు గా ఎస్. సురేందర్, జి. వీరేషం, ఏ.హరిలీల, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా గౌడ వెంకటస్వామి , సభ్యులుగా జి.యశోద, బి.రాజ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా ఎండి షరీఫ్, ఎం.శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు కానుగంటి రాజమౌళి, ఎన్నికల పరిశీలకులుగా సముద్రాల అంజయ్య వ్యవహరించారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్



**హుజురాబాద్, జనవరి 20, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపడుతున్న సంక్షేమ పథ కాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్ర భుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్దిదారులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఆలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని, ప్రజా ప్రభుత్వంలో పథ కాల అమలు పేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడాకార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.

# వార్డు సభల నిర్వహణపై సమావేశం



**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో వార్డు అధికారుల సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం ఈనెల 21, 22 తేదీల్లో 14 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించాలని నిర్ణయించారు. వార్డు సభలకు హాజరైన ప్రజల సమక్షంలో ఆహార భద్రత కార్డుల మంజూరు కోసం అర్హులైన వారి పేర్లు చదివి వినిపిస్తారని పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా కే బోలో యువత పెద్ద ఎత్తున పాల్గొనండి




**జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోలో సీజన్-5లి కార్యక్రమంపై పత్రికా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నౌకరి దో - నిషా నహీలి అనే ప్రధాన నినాదంతో దేశ వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బిజెపి పార్టీ 2014 లో దేశంలో అధికారంలోకి వచ్చేందుకు చేసిన ప్రధాన వాగ్దానం ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అనే హామీ, కానీ నేటి వరకు ఎలాంటి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం ఈ హామీ అమలు చేయడంలో విఫలం చెందారు,దేశానికి వెన్నుముక అయినటువంటి యువత నేడు ఉద్యోగ,ఉపాధి కల్పన లేక మత్తు భారిన పడుతున్నారు అని అన్నారు. మత్తు బారిన పడిన యువత నేరాలకు పాల్పడి దేశంలో 60% యువకులు వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు, వీటన్నిటిని బీజేపీ ప్రభుత్వానికి వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణం అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు with IYC App లో యంగ్ ఇండియా కి బోలో సీజన్-5 లో తమ యొక్క అభిప్రాయం 1 (ఒక) నిమిషం వీడియో రూపంలో చక్కగా వివరించాలి, ఆ వీడియోను %ఔట్ప్త కైజాాజూజూ% లో అప్లోడ్ చేసిన తమ పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా మీ సందేశాన్ని పరిశీలించి బహుమతులతో పాటు యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ యంగ్ ఇండియా కే బోలోలి కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో, జాతియ స్థాయిలో ఎంపిక చేస్తారు అని అన్నారు, ఎవరైతే యువత సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అవలంబించే యువజన వ్యతిరేక విధానాలపై చక్కటి సందేశం వీడియో రూపంలో తెలుపుతారో, వారికి రాష్ట్ర స్థాయిలో కాంపెటేషన్ కు ఆహ్వానం అందుతుంది అన్నారు, అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతియ స్థాయిలో కాంపెటేషన్ ఎంపిక చేస్తారు అని అన్నారు.రాష్ట్ర స్థాయిలో బహుమతులు

మొదటి బహుమతి- 10,000
రెండవ బహుమతి - 7500
మూడవ బహుమతి -5000
(మహిళలకు ప్రత్యేక బహుమతి)-7500
జాతీయ స్థాయిలో బహుమతులు
మొదటి బహుమతి -50,000
రెండవ బహుమతి -40,000
మూడవ బహుమతి -25,000
నాల్గవ స్థానంలో (మహిళలకు ప్రత్యేక బహుమతి) - 40,000ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, జిల్లా జనరల్ సెక్రటరీ- క్రాంతి కుమార్,నెల్లూరి ఉపేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడు- చిలుకపల్లి శ్రావన్ కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు- బానోత్ కిరణ్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు- గరిడేపల్లి కిషోర్ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు- అందే సైదన్ రావు పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ- గుగులోత్ సురేష్ నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు- కోటేష్ రఘునాథపాలెం మండల అధ్యక్షుడు - ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ మూడు షాపులు దగ్ధం

**- తక్షణం స్పందించిన టౌన్ Si, సీఐ, ఫైర్ సిబ్బంది**
**- 4 గం.లు శ్రమించి మంటలను అదుపులోకి**
**- సమాచారం అందించి అదుపు చర్యల్లో కోరంపల్లీచంటి**



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** మధిర పట్టణంలో వజ్ర షోరూం పక్కన ఉన్నటువంటి పాత పంచర్ల షాపు దాని పక్కన ఉన్నటువంటి సైకిల్ పంక్చర్ల షాపు, రంజాన్ మొగల్బిర్యానీ పాయింట్ నందు ఫైర్ ఆక్సిడెంట్ అయి షాపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంటలను అదుపు చేయడం కోసం రెండు ఫైర్ ఇంజన్లు అదుపు చేయడం కష్టంగా మారింది. విషయం తెలిసిన వెంటనే హుటాహుటీన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య వారి సిబ్బందితో వచ్చి ప్రమాద తీవ్రత మధిర సిఐ మధు కి ఫోన్ ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన ఫైర్ సిబ్బందితో మాట్లాడి ప్రమాద తీవ్రత తెలుసుకొని అగ్ని మాపక సిబ్బంది తో కలిసి నాలుగు గంటల వరకు శ్రమించి మంటలను అదుపు లోకి తీసుకురావడం జరిగింది. మధిర పోలీసులు ఫైర్ సిబ్బంది ఎంతో శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదానికి సంబంధించి కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ intuc నాయకుడు కొరంపల్లి చంటి ప్రమాద సమాచారాన్ని పోలీసులకు,ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం తో పాటు అక్కడే ఉండి మంటలను అదుపుచేసే చర్యల్లో పాల్గొన్నారు.

# జాయింట్ విల్ వేలంపాట వాయిదా



**మధిర ప్రజా జ్యోతి :** జాయింట్ విల్ వేలంపాటలో గందరగోళం. సోమవారం జాయింట్ వీల్ పాట వాయిదా వేస్తున్నట్లు ఈవో ప్రభాకర్ రావు తెలిపారు. డిపాజిట్ దారులు తక్కువగా ఉన్నందున, సిపిఎం శ్రేణులు జాయింట్ వీల్ పాటను తగ్గించాలని డిమాండ్ చేయటంతో కొంత గందరగోళంతో పాటను వాయిదా వేశారు. జాయింట్ వీల్ సగటు మానవుడు ఎక్కే విధంగా ఉండాలని కోరారు.దేవాలయం ఈవో కు సిపిఎం నాయకులు వినోదాన్ని వినోదంగా చూడాలని డబ్బు సంపాదించుకునేలా చూడొద్దని విజ్ఞప్తి చేశారు.

# యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. సోమవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బొజ్జాయిగూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి, 65 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను సీజ్ చేసి వాటి వాహన పత్రాలను తనిఖీ చేసి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు భద్రత, గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహన పత్రాలైన ఆర్సి, ఇన్సూరెన్స్ పత్రాలతో హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. వాహనానికి అన్ని పత్రాలు ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సందీప్, నాగుల్ మీరా, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత




**కల్లూరు జనవరి 20(ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోనిశాంతి నగర్ కి చెందిన నిరుపేద విద్యార్థి తేళ్లపుట్ట ఉదయ్ కిరణ్ ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం కొమరం భీమ్ ఆశీఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు చదువుచున్నాడు.అతని ఆర్థిక పరిస్థితి బాగలేక ఫీజు కట్టలేక తన దీన పరిస్థితిని స్ఫూర్తి పౌండేషన్ ప్రతినిధి వరక రామారావు దృష్టికి తీసుకెళ్లగా స్ఫూర్తి పౌండేషన్ దాతలు వెంటనే స్పందించి ఆ విద్యార్థి చదువుకొరకు ఒక లక్షా నాలుగు వేల నాలుగు వందల రూపాయిలు చెక్ ను స్ఫూర్తి పౌండేషన్ ప్రతినిధి సీతారత్న కుమారి చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులు రాంబాబు,ధనలక్ష్మి లకు అందించారు.విద్యార్థి తల్లిదండ్రులు స్ఫూర్తిఫౌండేషన్ ధాతలకు,ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహాయానికి ఋణపడి ఉంటామని తెలిపారు.

# 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు ఆహ్వానం



**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:**2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో ఇంటర్ మెదటి సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ముదస్సర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం యంపిసి, బైపిసి ఇంగ్లీష్ మీడియంలో ముస్లిం, మైనారిటీ, ఎస్సి, ఎస్టి, బిసి, ఓసి విద్యార్థులకు పరిమిత సీట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాల ధీటుగా అత్యుత్తమ ఫలితాలు అందిస్తు, అత్యున్నతమైన లెక్చరర్లతో ఉచితంగా ఈఏపిసెట్,నీట్, జెఈఈ మెయిన్స్, ఐఐటి కోచింగ్ ఇవ్వబడునని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకోని నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికహారం కోసం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం, కాస్మోటిక్ చార్జీలు పెంచారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 28 వరకు www.tgmreistelangana.cgg.in వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా నేరుగా మైనారిటీ గురుకుల కళాశాలలో సర్టిఫికెట్లు అందచేయాలని, విద్యార్థి ఆధార్ కార్డు, ఫోటో ఇవ్వాలని కోరారు. ఇంటర్ మొదటి సంవత్సర%శీ% యంపిసి, బైపిసిలలో 80 సీట్లకు గాను 60 ముస్లిమ్ మైనారిటీ, బీసీ-10, ఎస్సి-5, ఎస్టి-3, ఓసి -2 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సర్ హుస్సేన్, సెల్ :9666286874, పిడి నజీముద్దీన్ సెల్ :9866401175 లలో సంప్రదించాలని కోరారు.

# విద్యార్థుల అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం






**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:**విద్యార్థుల అభివృద్దే నా ప్రథమ కర్తవ్యమని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వై. చిన్నప్పయ్య పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీనియర్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. సోమవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నా జీవితంలో నేను ఏ పదవిలో ఉన్న విద్యార్థుల అభివృద్దే నా ప్రథమ కర్తవ్యమని, వైస్ ప్రెసిడెంట్ గా ఈ పదవి ద్వారా కళాశాల అభివృద్ధికి, మరిన్ని అవకాశాలు, వసతులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. కళాశాల పురోగోభివృద్ధికి ప్రతి ఒక్క అధ్యాపకుడు అంకితభావంతో సమిష్టి కృషితో కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ రావు, డా. బి. శ్రీదేవి, డా. బి. నాగేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, డా. రాకేష్ శ్రీరామ, డా. ఎం. వెంకటేశ్వరావు, బి. సరిత, ఎస్. ఈశ్వర్, డా. ఎం. రాజు, డి. వెంకటేశ్వర్లు, టి. శ్రీకాంత్, టి. యువకుమార్, పి. లక్ష్మణ్ రావు, వై. సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణపై సన్నాహక సమావేశం

**కల్లూరు జనవరి 20(ప్రజా జ్యోతి):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 స్కీములకు సంబంధించిన గ్రామ సభలకు సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించినట్లు ఎంపీడీవో డి.చంద్రశేఖర్ అన్నారు. గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపికపై తీసుకోవాల్సిన విధి విధానాలను వివరించారు.మండలంలో 21, 22, 23 తేదీలలో రేషన్ కార్డు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గృహాల పై అన్ని గ్రామ పంచాయతీ గ్రామసభల్లో అర్హులైన జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.అర్హుల జాబితాలో పేరు లేని వారు ఏ మాత్రం అధైర్య పడకుండా గ్రామసభలో మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్,తాహసిల్దార్ పులి సాంబశివుడు,ఎం పి ఓ సురేష్





కుమార్,వ్యవసాయ అధికారిణి ఎం.రూప,ఏపీవో హేమమాలిని,ఐసిడిఎస్ ఎసిడిపిఓ,గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి.

## సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్

## జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** రఘునాథపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తిం చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేని పక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ డిలైట్‌లో అషు రెడ్డి మెరుపులు



సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడూ కొత్త లుక్‌లతో మెరిసిపోతున్న అషు రెడ్డి తన అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో గ్లామర్ పిక్స్ షేర్ చేయడంలో ముందుండే అషు, ఇప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. "గోల్డెన్ డిలైట్" క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలో ఆమె వేసిన అద్భుతమైన గోల్డెన్ ప్రింటెడ్ బాడీ ఫిట్ డ్రెస్, దీనికి జతగా ధరించిన స్టైలిష్ డెనిమ్ జాకెట్ ఆమెకు మరింత గ్లామర్ ని తీసుకువచ్చింది.ఆమె వైభవంగా మెరిసే హావభావాలు, ఆడిట్యూడ్ నెటిజన్ల మనసులను బాగా ఆకట్టుకున్నాయి. అషు రెడ్డి గతంలో జూనియర్ సమంతగా గుర్తింపు తెచ్చుకుని, తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇటీవల ఆమె ఈ ఇమేజ్‌కు దూరంగా వెళ్లి తనకంటూ ప్రత్యేకమైన స్టైల్ స్టేట్మెంట్‌ను క్రియేట్ చేసుకుంటోంది. ఈ ట్రాన్సిషన్‌లో ఆమె లుక్, ప్రెజెన్స్ మరింత ఇంప్రెసివ్‌గా మారాయి."హ్యాపీ సోల్స్ ఆర్ ద ప్రెట్టియెస్ట్" అనే క్యాప్షన్ కూడా ఆమె కాన్ఫిడెన్స్‌ను ప్రతిబింబిస్తోంది. ఫిట్‌నెస్ మీద దృష్టి పెట్టిన తర్వాత ఆమె గ్లామర్ లుక్ మరింత అందంగా మారింది.

ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ తాజా ఫోటోలు అభిమానులకు మాత్రమే కాకుండా, నెటిజన్లకు కూడా ఫుల్ టాక్ ఆఫ్ ద టౌన్ అయ్యాయి. అషు రెడ్డి ధరించిన గోల్డెన్ ప్రింటెడ్ డ్రస్ ఆమె అందాన్ని హైలైట్ చేస్తూ ప్రత్యేకమైన లుక్ ఇస్తోంది.ఆమె తన లుక్‌తోనే కాకుండా ఫోటోకి ఇచ్చిన క్యాప్షన్‌తో కూడా ప్రత్యేకమైన మెసేజ్‌ని అందించింది. నేనే ఒక స్టైల్ అంటూ గతంలో చెప్పినట్లు, ఈ లుక్ ఆమె వ్యక్తిత్వానికి, ఆత్మవిశ్వాసానికి తార్కాణంగా నిలిచింది. అషు రెడ్డి సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌ను కేవలం గ్లామర్ షోతోనే కాదు, కాన్ఫిడెంట్ లుక్‌లు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ద్వారా కూడా అట్రాక్ట్ చేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న డ్రస్ ఫ్యాషన్‌కి హై గ్లామర్ టచ్‌తో మోడ్రన్ ట్రెండ్‌ని మిళితం చేసినట్లు కనిపిస్తోంది. ఇలాంటి యూనిక్ లుక్‌లు ఆమెను సోషల్ మీడియాలో మరింత ప్రత్యేకంగా నిలిపాయి.



## ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం





## ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్

# అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో స్టన్ అయ్యేలా..

ఇటీవలే తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకున్న అనన్య నాగళ్ల, సెన్సేషన్ గా మారింది. ఈ సారి బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో సొగసును మెరిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. "బ్లాక్ లవ్%ౌ%" అనే క్యాప్షన్ తో తన ఫోటోలను షేర్ చేయగా, నెటిజన్లు ఇన్‌స్టాగ్రామ్ ను కామెంట్లతో ముంచెత్తారు. ఈ గ్లామర్ ఫోటోల ద్వారా అనన్య తనలోని స్టైలిష్ మరియు ఎలిగెంట్ లుక్స్ ని అందరికీ పరిచయం చేసింది.అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను స్టన్ అయ్యేలా చేశాయి. సింపుల్ మరియు క్లాసి జ్యూయల్రీతో తన లుక్ ను మరింత ఎలివేట్ చేసింది. చోకర్ నెక్లెస్, ట్రెడిషనల్ ఇయర్ రింగ్స్ తో తన లుక్ కు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లుక్ లో అనన్యకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ ఎంపికలలో ఉన్న విశిష్టత స్పష్టంగా కనిపిస్తుంది.ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వేలకు పైగా లైక్స్ మరియు కామెంట్స్ తో వైరల్ అయ్యాయి. "నువ్వు కూడా గ్లామర్ డోస్ తో షాక్ ఇచ్చేస్తున్నావు" అంటూ ఒక కామెంట్ ఉండగా, మరికొంతమంది ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అనన్య నాగళ్ల పట్ల అభిమానుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఆమె కెరీర్ లో ఈ గ్లామర్ లుక్ ఒక కొత్త అధ్యాయం లాంటిదని చెప్పవచ్చు.అనన్య తన సినిమా కెరీర్ లో మోస్ట్ లీ పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ పై దృష్టి సారించినప్పటికీ, ఈ విధంగా గ్లామర్ పిక్స్ తో కూడా సర్‌ప్రైజ్ చేయడం చూస్తుంటే, అభిమానుల అంచనాలను పెంచుతోందని చెప్పాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967